# ఎల్లో సింగం
YELLOW SINGAM
డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి
సంపుటి: 1 | సంచిక: 185 | పేజీలు 14 | వెల 4/- | గురువారం 3 జూలై 2025


## ప్రతి కుటుంబానికి అండగా..

# పెద్ద కొడుకుగా సేవ చేస్తున్నా

- కుప్పం ప్రజా వేదికలో సీఎం చంద్రబాబు నాయుడు

- బ్రాండ్ కుప్పం.. అభివృద్ధికి చంద్రబాబు సూపర్ రూట్ మ్యాప్
- ప్రతి ఇంటికీ వెలుగు, ప్రతి రైతుకి నీరు.. ఇదే నాయకత్వం!
- ఇప్పుడున్నది 2014 సీఎం కాదు... 1995 సీఎం
- సంక్షేమం × అభివృద్ధి.. గోల్డెన్ కుప్పం 2029
- కుప్పంలో కెమిస్ట్రీ కాదు... డెవలప్మెంట్ హిస్టరీ రాయుతున్న సీఎం
- ఏడాదిలో కుప్పానికి హంద్రీ-నీవా నీళ్లు
- కుప్పంలో విమానాశ్రయం ఏర్పాటు దిశగా అడుగులు
- నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి రూ.50 కోట్లు
- పారదర్శక పాలన, ప్రగతి పథం..
- గతం నాశనం చేసినా... భవిష్యత్తు నిర్మించేది సైకిల్నే
- కుప్పం నుంచి స్టార్ట్.. స్వర్ణాంధ్ర వైపు అడుగులు
- సైకిల్ తిరిగితే అభివృద్ధి తిరుగుతుంది

>>>3లో..





## కుప్పం అభివృద్ధికి శంఖారవం

*- రూ.1617 కోట్లతో అభివృద్ధి ఒప్పందాలు*

- యువతకు నైపుణ్య శిక్షణ.. హిందాల్కోతో ఒప్పందం
- ఈ-ఆటో ప్లాంట్‌కి రూ.200 కోట్లు.. 410 ఉద్యోగాలు
- సోయా ప్రాసెసింగ్ యూనిట్
- రైతులకు భారీ లాభం
- సోలార్ టాప్ ప్రాజెక్ట్
- ఇంటింటికీ విద్యుత్ స్వయం సమృద్ధి
- బ్రాండ్ కుప్పం గిఫ్ట్ హ్యాంపర్
- స్థానిక ఉత్పత్తులకు ప్రోత్సాహం
- ఉపాధికి కొత్త దారులు
- 10 వేలకుపైగా అవకాశాలు
- పేదలకు ఉపాధి, రైతులకు ఆదాయం, మహిళలకు అవకాశాలు

2

### 10న రాష్ట్ర వ్యాప్తంగా

## మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0

- ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఒకేసారి చరిత్రాత్మక సమావేశం
- 61,135 పాఠశాలల్లో 2.28 కోట్లు పాల్గొనే ఘన కార్యక్రమం
- తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య బంధానికి కొత్త దారులు
- విద్యా మంత్రిత్వ శాఖ పరిష్కార యాత్రలో ప్రజల భాగస్వామ్యం
- ఏపి మోడల్ ఎడ్యుకేషన్‌కి పునాది వేసే సమిష్టి ఉద్యమం
- పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, టీచర్ల జట్టుగా ప్రయాణం



5

## తాడేపల్లిలో "సుపరిపాలనలో తొలి అడుగు"

- ❑ త్వరితగతిన రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం
- ❑ అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం
- ❑ ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ప్రజలకు వివరించిన మంత్రి
- ❑ పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ప్రజలు
- ❑ బీసీ సామాజికవర్గం ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు
- ❑ స్థానికులకు అండగా ఉంటామని మంత్రి భరోసా



5

# కుప్పం అభివృద్ధికి శంఖారావం

## - రూ.1617 కోట్లతో అభివృద్ధి ఒప్పందాలు

- యువతకు నైపుణ్య శిక్షణ.. హిందాల్కోతో ఒప్పందం
- ఈ-ఆటో ప్లాంట్‌కి రూ.200 కోట్లు.. 410 ఉద్యోగాలు
- సోయా ప్రాసెసింగ్ యూనిట్
- రైతులకు భారీ లాభం
- సోలార్ టాప్ ప్రాజెక్ట్
- ఇంటింటికీ విద్యుత్ స్వయం సమృద్ధి
- బ్రాండ్ కుప్పం గిఫ్ట్ హ్యాంపర్
- స్థానిక ఉత్పత్తులకు ప్రోత్సాహం
- ఉపాధికి కొత్త దారులు
- 10 వేలకుపైగా అవకాశాలు
- 2026 నాటికి మరో మూడు కంపెనీలు ఒప్పందాలకు సిద్ధం
- పేదలకు ఉపాధి, రైతులకు ఆదాయం, మహిళలకు అవకాశాలు





**కుప్పం, జూలై 2(ఎల్లో సింగం):**
కుప్పం నియోజకవర్గం అభివృద్ధి, యువతకు నైపుణ్య శిక్షణకు సంబంధించి నాలుగు కంపెనీలతో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రూ.1617 కోట్ల విలువైన ఒప్పందాలు కుదిరాయి. హిందాల్కో జనసేవా ట్రస్ట్ భాగస్వామ్యంతో కుప్పంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు ఒప్పందం కుదిరింది. మూడేళ్లలో వెయ్యిమంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు హిందాల్కో ముందుకొచ్చింది. మొత్తం 750 కుటుంబాలకు ఉపాధి కల్పించనుంది. 50మంది బంగారు కుటుంబాలను కూడా హిందాల్కో ట్రస్ట్ దత్తత తీసుకోనుంది. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మాన్యుఫాక్చరింగ్ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి కల్పించనున్నారు. ప్రస్తుతం ఆయా రంగాల్లో పనిచేస్తున్న వారికీ రీ స్కిల్ కార్యక్రమం కింద నైపుణ్యాలను అందించనున్నారు. రూ.200 కోట్ల వ్యయంతో ఈ-ఆటోలు, ఈ-బైకులు, ఈ-స్వీపింగ్ ఎలక్ట్రిక్ మెషిన్ల తయారీ కంపెనీ స్థాపనకుగానూ ఈ-రాయస్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదిరింది. తద్వారా 410మందికి ఉపాధి కలుగనుంది. కుప్పం నియోజకవర్గంలో ఇంటింటి చెత్త సేకరణకు 130 ఎలక్ట్రిక్ ఆటోలను ఈ-రాయస్ సంస్థ అందించనుంది. రూ.525 కోట్లతో సమీకృత పాల ఉత్పత్తుల పోషకాహార కాంప్లెక్స్ ఏర్పాటుకు ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ -కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా 7 వేలమందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి కల్పనతోపాటు స్థానిక పాడి రైతులకు ఏస్ ఇంటర్నేషనల్ సహకారం అందించనుంది. రోజుకు 7.5 లక్షల లీటర్ల పాలను ప్రాసెస్ చేసేలా ప్లాంట్ నిర్మాణం చేపట్టనున్నారు. దీంతోపాటు రూ.372.8 కోట్ల పెట్టుబడితో ఎస్వీఎఫ్ సోయా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతోనూ కడ ఒప్పందం చేసుకుంది. 2 లక్షలమంది రైతులకు లబ్ది కలిగేలా ప్లాంట్‌ను ఎస్వీఎఫ్ సోయా లిమిటెడ్ సంస్థ ఏర్పాటు చేయనుంది. 3 వేలమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి. ఈ మూడు సంస్థలూ 2026 డిసెంబరునాటికి ఉత్పత్తి ప్రారంభించేలా కార్యాచరణ చేపట్టనున్నారు. దీంతోపాటు కుప్పంలో సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేలా ఎస్పీడీసీఎల్ మరో ఒప్పందం చేసుకుంది. మరోవైపు కుప్పం బ్రాండ్ ప్రమోషన్‌లో భాగంగా సహజ సిద్ధంగా దొరికే వస్తువులతో కూడిన గిఫ్ట్ హ్యాంపర్ ప్యాక్‌ను స్థానిక ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్త తయారు చేశారు. స్థానికంగా కుప్పంలోనే దొరికే తేనె, జాస్మిన్, రోజ్ టీ, కుప్పం గ్రానైట్, ఆవు నెయ్యి ప్యాకెట్, బాత్ పౌడర్, మిల్లెట్ కుకీస్, కుప్పంలో దొరికే సోప్ నట్స్‌తో గిఫ్ట్ హ్యాంపర్ రూపొందించారు. గిఫ్ట్ హ్యాంపర్ వస్తువులను సీఎం చంద్రబాబు స్వయంగా పరిశీలించి






## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

### మీరు పంపవలసినవి:

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# ప్రజల పాలనకు కొత్త వెలుగు

## - సంక్షేమంలో చరిత్ర సృష్టిస్తున్న సీఎం చంద్రబాబు



2వ పేజీ తరువాయి..

పెట్టుబడులు వచ్చాయో ఒక్క ఏడాదిలో అంతకంటే ఎక్కువ పెట్టుబడులు తెచ్చాం. వీలైనంత త్వరలో నిరుద్యోగ భృతికి శ్రీకారం చుడతాం. పోలవరాన్ని గత ప్రభుత్వం ఏవిధంగా భ్రష్టుపట్టించిందో మీరే చూశారు. డయాఫ్రం వాల్ మేము పూర్తిచేస్తే కాఫర్ డ్యామ్ పూర్తి చేయలేదు. ఆ భగవంతుడు పోలవరం పూర్తిచేసే బాధ్యత నాకే ఇచ్చారు. 2027కి పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేసే బాధ్యత తీసుకుంటాం. దేశంలో ఎక్కడారాని విధంగా 50 లక్షల క్యూసెక్కుల వరద వచ్చే ప్రాజెక్టు పోలవరం. అది ప్రమాదంలో పడకూడదు. డిసెంబర్‌కు డయాఫ్రం వాల్ పూర్తిచేస్తాం. గత ఐదేళ్లలో 4 శాతం పనులు పూర్తిచేస్తే నేను ఒక్క ఏడాదిలో 6 శాతం పూర్తిచేశాం' అని చంద్రబాబు వివరించారు.

### రాజకీయాల్లోకి రౌడీలు

'ఒకప్పుడు రాజకీయాల్లో రౌడీలు ఉండేవారు కాదు. కానీ ఇప్పుడు నేరుగా వస్తున్నారు. వారే నేతలుగా తయారవుతున్నారు. తప్పు చేస్తే ఎవర్నీ వదలిపెట్టం. పాయకరావుపేట సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో విద్యార్థులకు సరైన ఆహారం పెట్టని అధికారులను సస్పెండ్ చేశాను. నేను ప్రతి అడుగూ ఆచితూచి వేస్తాను. వివేకా హత్య విషయంలో నన్నే ఏమార్చారు. వివేకా గుండెపోటుతో చనిపోయాడని సాక్షి టీవీలో స్క్రోలింగ్ వేస్తే అందరిలాగే నేనూ నమ్మాను. రూమంతా నెత్తురు ఉంటే కడిగేశారు. కొత్త బెడ్ షీట్ వేశారు. దేహానికి కుట్లు వేశారు. అంత్యక్రియలకు రెడీ అయ్యారు. వివేకా కుమార్తెకు అనుమానం వచ్చి పోస్టుమార్టమ్ చేయించమంది. గుండెపోటు కాదు గొడ్డలిపోటని పోస్టుమార్టమ్‌లో తేలింది. సాక్షి పేపర్‌లో నా చేతిలో కత్తి పెట్టి నారాసుర రక్త చరిత్ర అని రాశారు. ఒక ముఖ్యమంత్రి అయినా ఆనాడు నేను నిస్సహాయుడినయ్యాను. ఆ రోజే అరెస్ట్ చేసి ఉంటే రాష్ట్రానికి మంచి జరిగేది. గత ఐదేళ్లు నన్ను బయటకు రానివ్వలేదు. నా ఇంటికి తాళ్లు కట్టారు. విశాఖ వెళితే తిరిగి పంపారు. తెనాలిలో రౌడీషీటర్లను పలకరించారు. ఇరుకు సందుల్లో మీటింగ్ వద్దంటే వినడంలేదు. కారు కింద వ్యక్తి పడితే తొక్కించి ఈడ్చి పక్కనపడేశారు. జగన్ కారు కిందే సింగయ్య పడ్డాడని పూర్తి ఆధారాలు లభించాయి. నేను ఎలాంటి వారితో రాజకీయాలు చేస్తున్నాను? నా జీవితంలో ఒక వ్యక్తిని కొట్టింది కూడా లేదు. ప్రజల కోసమే నేరస్థులతో రాజకీయం చేయాల్సి వస్తోంది. ఒక పెళ్లి చేయాలంటే ఏడు తరాలు చూస్తారు. కానీ ఒక నేతను ఎన్నుకునేటప్పుడు గుడ్డిగా ఓటేస్తారా? ప్రజలు ఆలోచించాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

### కొవ్వూరు అభివృద్ధి బాధ్యత నాది

ఓవైపు గోదావరి, ఇంకోవైపు కడియం, మరోవైపు పాపికొండలు వంటి అందమైన ప్రదేశాలు ఇక్కడ ఉన్నాయి. పర్యాటకం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాం. జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులన్నీ పూర్తి చేస్తాం. కొవ్వూరులో డిగ్రీ కాలేజీ నిర్మిస్తాం. స్థానిక ప్రభుత్వాసుపత్రిని 150 పడకల సామర్థ్యంతో అభివృద్ధి చేస్తాం. అలాగే రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 100నుంచి 150 పడకల ఆస్పత్రులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

### పీ-4తో పేదరిక నిర్మూలన

పేదరికంలేని సమాజ సాధన లక్ష్యంగా పీ–4కు శ్రీకారం చుట్టాం. నేను కూడా చిన్న కుటుంబంలోనే పుట్టాను. దేవుని దయతో అంచెలంచలుగా ఎదిగాను. అంబేద్కర్, నరేంద్రమోదీ, ఎన్టీఆర్, పవన్‌కల్యాణ్ వంటివారు ఎందరో సాధారణ కుటుంబంలో పుట్టారు. బరోడా రాజు అంబేద్కర్‌కు చదువుకోవడానికి సాయం చేశారు. లండన్ వెళ్లేందుకు నెలకు రూ.12 డాలర్లు ఇచ్చారు. ఆ సాయంతో బాగా చదువుకుని దేశానికి రాజ్యాంగం రాశారు. అందరూ సమాజం వల్లే పైకి వచ్చారు. ఆర్థికంగా ఉన్నతిలో ఉన్న 10శాతం మంది కిందిస్థాయిలో ఉన్న 20 శాతంమందిని ఆదుకోవాలి. బిల్ గేట్స్ సంపాదించిన సొమ్ములో 99 శాతం తిరిగి సమాజానికి ఇచ్చేస్తున్నాడు. వేదాంత కంపెనీ కూడా 75శాతం సమాజానికి ఇచ్చేస్తోందని చంద్రబాబు ప్రజల్లో చైతన్యం నింపారు.

### మా కుటుంబాన్ని ఆదుకోండి..

మూలపర్తి నవ్యశ్రీ మాట్లాడుతూ... మా అమ్మానాన్న కూలికి వెళ్తారు. మేం ముగ్గురం ఆడపిల్లలం. ఒకరు వికలాంగురాలు. నేను డిగ్రీ చేశాను. పై చదువులు చదవాలని ఉన్నప్పటికీ కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా మధ్యలోనే మానేశాను. టీచర్‌గా ఉద్యోగం చేస్తున్నాను. మా చెల్లిని కూడా లోన్ తీసుకుని చదివిస్తున్నాం. సీఎం చంద్రబాబు మాకు పెన్షన్ మంజూరు చేశారు. 2019లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు మాకు ఇల్లు మంజూరు చేశారు. అది గత ఐదేళ్లలో నిర్మాణంలోనే ఆగిపోయింది. ఆ నిర్మాణం పూర్తిచేయమని కోరుతున్నాం. మా కుటుంబాన్ని ఆదుకుంటే నేను కూడా బాగా స్థిరపడి మరిన్ని కుటుంబాలను ఆదుకుంటానని విన్నవించుకుంది.

దీనిపై మార్గదర్శి మాట్లాడుతూ.... నేనూ చిన్న కుటుంబం నుంచే వచ్చాను. ప్రభుత్వ పాఠశాలలో చదివాను. బిట్స్ బిలానీలో ఆర్గానిక్ కెమెస్ట్రీలో పీహెచ్‌డీ చేశాను. తాళ్లపూడి మండలంలో ఠాకూర్ లేబరెటరీస్ స్థాపించాము. ఆ సంస్థనుంచి 1500 మందికి ఉపాధి కల్పిస్తున్నాము. ఆ కుటుంబ బాధ్యత మేము తీసుకుంటాము. ఆ అమ్మాయిని చదివిస్తాను. మా సంస్థలో జాబ్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.... ఆర్థిక సంస్కరణలు వచ్చాక పీ–3 వచ్చింది. ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వంతో అవగాహన చేసుకున్నారు. అప్పులు తెచ్చి పనులు చేశారు. తిరిగి తీర్చారు. నేను చిన్నప్పుడు ఎన్నో ఇబ్బందులతో చదువుకున్నాను. అవకాశాలను ఉపయోగించుకుని ముందుకువెళ్ళాను. ఒకప్పుడు జన్మభూమి పిలుస్తోంది రా అంటే ప్రపంచంలోని తెలుగువారు ముందుకొచ్చి చాలా పనులు చేశారు. ఆగస్టు 15నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, కనీసం లక్షమంది మార్గదర్శులు దత్తత తీసుకునే కార్యక్రమం నిర్వహిస్తాం. దానికి టాటా, బిర్లా, అదానీ, జిందాల్ వంటివారిని పిలుస్తానని తెలిపారు.








## ప్రతి కుటుంబానికి అండగా..

# పెద్ద కొడుకుగా సేవ చేస్తున్నా

### కుప్పం ప్రజా వేదికలో సీఎం చంద్రబాబు నాయుడు





3వ పేజీ తరువాయి..

కొనసాగిస్తున్నాం. కొవ్వూరు నియోజకవర్గంలో ఓ చర్మకారుడ్ని పలకరించి, డప్పు కళాకారులకిచ్చే పెన్షన్ ఇచ్చాను.. ఇది నాకు చాలా ఆనందాన్ని కలిగించింది. ఏ రాష్ట్రమూ ఏపీ ఇస్తున్నంత పెన్షన్ను ఇవ్వడం లేదు. కుప్పం పక్కనే తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి.. అక్కడా ఇలా పెన్షన్లు ఇవ్వడం లేదు. దివ్యాంగులకు 12 రెట్లమేర పెంచి పెన్షన్ ఇస్తున్నాం. కిడ్నీలాంటి వ్యాధిగ్రస్తులకు కూడా ప్రభుత్వం సాయం చేస్తోంది. మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. మీ ఇంటికి పెద్దకొడుకు తరహాలో సేవచేస్తున్నా. కష్టాల్లో ఉన్న ప్రజల్ని ఆదుకోవటం కూటమి ప్రభుత్వ బాధ్యత. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం పథకం అమలు చేశాం. ఐదుగురు పిల్లలుంటే ఒకేసారి రూ.75 వేలు చెల్లించాం. భవిష్యత్తులో కూడా ఈ పథకాన్ని అమలు చేస్తూనే ఉంటాం. రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు చెల్లిస్తాం. గత ప్రభుత్వం రూ.7500 మాత్రమే ఇచ్చింది. గత ప్రభుత్వానికంటే.. డబుల్ సంక్షేమం చేస్తున్నాం. దీపంకింద గ్యాస్ పథకం, పెంచిన పెన్షన్ల కింద పేద, మధ్య తరగతతి వారిని ఆదుకుంటున్నాం. ఏ నాయకుడు ప్రజలకు అండగా నిలుస్తారు, జీవితాల్లో వెలుగులు నింపుతారో వారినే ఆదరించాలి. 3775 పెన్షన్లు కుప్పంలో అదనంగా ఇస్తున్నాం. రాష్ట్రంలో అర్హులందరికీ పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయించాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందుతున్నాయి. ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లకుండానే పౌరసేవలు అందేలా గవర్నెన్సును రూపొందించాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సమస్య పరిష్కారం లభించేలా కార్యాచరణ చేపడుతున్నాం. ఆగస్టు 15లోగా 15 లక్షల బంగారు కుటుంబాలకు లక్షలమంది మార్గదర్శకులను సిద్ధం చేస్తాం. 2029నాటికి పేదరికం లేని రాష్ట్రాన్ని తయారు చేస్తా"మని చంద్రబాబు చెప్పారు.

### సైకిల్ ఈజ్ ది బెస్ట్

"కుప్పంలో 400 మంది డ్వాక్రా మహిళలకు ఈ-సైకిళ్లను అందిస్తున్నాం. ఎక్కువ శ్రమ లేకుండా సైకిల్ తొక్కవచ్చు.. వ్యాయామం కోసం కూడా సైకిల్ తొక్కాలి. అందుకే సైకిల్ ఈజ్ ది బెస్ట్, సైకిల్ తొక్కితే ఆరోగ్యం, ఆనందం. సైకిలే శాశ్వతం. గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్ రికార్డులన్నీ అస్తవ్యస్తం చేశారు. 22ఏ భూముల్ని ఇష్టానుసారంగా అమ్మేశారు. రాష్ట్రంలో భూ వివాదాలు లేకుండా, ఆక్రమణలు లేకుండా కాపాడే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంది. గతంలో క్వార్టర్ బాటిల్ తాగి నానా యాగీ చేశారు. అఘాయిత్యాలకు పాల్పడ్డారు. రౌడీయిజం చేస్తే ఆటలు సాగనివ్వను. ప్రస్తుతం ఉన్నది సీబీఎన్-2014 కాదు.. సీబీఎన్-1995. 9సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన నాపై ఎప్పుడైనా నేరారోపణలు ఉన్నాయా..? ఇప్పుడు కొందరు రాజకీయాలను నేరమయం చేస్తున్నారు. బాబాయిని చంపి.. నాపై నేరం మోపారు. కారు కింద వారి కార్యకర్తల్నే తొక్కించి.. కుక్కపిల్లలా రోడ్డుపక్కన పడేశారు. ఇప్పుడు వారి కార్యకర్త మరణానికి కారణం ప్రభుత్వమేనంటున్నారు. కోడికత్తి, గులకరాయి లాంటి డ్రామాలాడి నాపైనే నెపం పెట్టారు. హత్యా రాజకీయాలు, శవ రాజకీయాలు చేయను. నాకు తెలిసింది ప్రజాహిత రాజకీయాలు మాత్రమే. రాక్షసులపై యుద్ధం చేస్తున్నా. అభివృద్ధి, సంక్షేమ కోసం యజ్ఞం చేస్తున్నా. యజ్ఞ ఫలితాలను ప్రజలకు అందిస్తాను. తప్పు చేసే వ్యక్తుల్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు. కులాలు మతాలు కాదు కావాల్సింది అభివృద్ధే. తద్వారా నియోజకవర్గం అభివృద్ధి జరగాలన్నదే నా ఆకాంక్ష. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. అందుకే నెల రోజుల పాటు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని చేపడుతున్నాం. పార్టీ అధ్యక్షుడిగా పార్టీలో కార్యకర్తలను, సీఎంగా కలెక్టర్‌నుంచి క్షేత్రస్థాయిలో ఉద్యోగివరకూ అందరినీ సమన్వయంతో పనిచేయించి పొలిటికల్ గవర్నెన్సు చేస్తున్నాం. పీ-4 ద్వారా పేదలను ఆదుకునేలా బంగారు కుటుంబాలను- మార్గదర్శుల ద్వారా కార్యక్రమం అమలు చేస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.

కుప్పంలో కొత్తగా ఎంపికైన పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లను సీఎం అందచేశారు. అలాగే దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. దీపం -2.0 పథకం కింద కొత్తగా వేయిమందికి గ్యాస్ కనెక్షన్లు అందచేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా కుప్పం వచ్చిన ముఖ్యమంత్రికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సహా చిత్తూరు, కుప్పం స్థానిక నేతలు, జిల్లా కలెకర్ట్, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.

# 'షైనింగ్ టీచర్'కు ఘన సత్కారం

### - ప్రభుత్వ విద్యలో మార్పుకు ఉపాధ్యాయుల కీలక పాత్ర: మంత్రి లోకేష్

**ఉండవల్లి, జూలై 2(ఎల్లో సింగం):**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, వారి అంకితభావంతోనే విద్యా రంగంలో వాస్తవిక మార్పులు సాధ్యమవుతాయని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఆయన బుధవారం కర్నూలు జిల్లా పత్తికొండ మండలం జేఎం తండాలోని ప్రభుత్వ ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు ఎం. కల్యాణిని 'షైనింగ్ టీచర్'గా సత్కరించారు. ఆమెను కుటుంబసమేతంగా తన ఉండవల్లి నివాసానికి ఆహ్వానించి, ప్రశంసలతో పొంగిపొర్లారు. 2017లో కేవలం 14 మంది విద్యార్థులతో పని ప్రారంభించిన కల్యాణి, తల్లిదండ్రుల్లో విశ్వాసం కలిగిస్తూ విద్యార్థుల సంఖ్యను 53కి పెంచారు. సొంత ఖర్చులతో స్టడీ మెటీరియల్స్ అందించడమే కాక, పాఠశాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడంలో ఆమె శ్రద్ధ వహించారు. దీంతో నాణ్యమైన విద్య కోసం పొరుగు గ్రామాల నుంచి కూడా విద్యార్థులు చేరడం ప్రారంభించారు. ఇప్పటివరకు 23 మంది గురుకుల పాఠశాలల్లో ప్రవేశించగా, ఒకరు నవోదయలో కూడా స్థానం పొందారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ విద్యార్థిగా మారి ఆమె సూచనలు స్వీకరించారు. "సింగిల్ టీచర్‌గా ఎంతో అద్భుతంగా పనిచేసిన మీ అభ్యాసాన్ని నేర్చుకోవాలి," అని అన్నారు. 'స్టార్ ఆఫ్ ది వీక్', 'దీర్ఘాయుష్మాన్ భవ', 'మా తొలి అడుగు' వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆసక్తి పెంచే మార్గాలు అని





ఆయన అభినందించారు.

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 9,600 పాఠశాలల్లో తరగతికో ఉపాధ్యాయుడు ఉన్నారని తెలిపారు. మెరుగైన బోధన కోసం అవసరమైతే మరిన్ని టీచర్లను నియమిస్తామని అన్నారు. "ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుంది. సీఎం చంద్రబాబు, ఉప సీఎం పవన్ కల్యాణ్ నడుపుతున్న ఈ ఉద్యమం వల్ల ప్రజల్లో ప్రభుత్వ విద్యపై నమ్మకం పెరుగుతుంది," అని తెలిపారు. డిజిటల్ విద్య, వర్క్ బుక్స్, రాజ్యాంగ అవగాహన వంటి అంశాలను విద్యా విధానంలో చేరుస్తామని వివరించారు.

ఉపాధ్యాయురాలు కల్యాణి మాట్లాడుతూ, "పిల్లల విజయం కోసం ఎప్పుడూ తపనగా ఉంటాను. పాఠశాలపై నమ్మకాన్ని తల్లిదండ్రుల్లో నెలకొల్పటమే నా మొదటి విజయం," అని చెప్పారు. విద్యాశాఖ మంత్రిగా మంత్రి లోకేష్ స్వయంగా తనను సత్కరించడాన్ని గొప్ప గౌరవంగా అభివర్ణించారు.

## 10న రాష్ట్ర వ్యాప్తంగా

# మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0

- ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఒకేసారి చరిత్రాత్మక సమావేశం
- 61,135 పాఠశాలల్లో 2.28 కోట్లు పాల్గొనే ఘన కార్యక్రమం
- తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య బంధానికి కొత్త దారులు
- విద్యా మంత్రిత్వ శాఖ పరిష్కార యాత్రలో ప్రజల భాగస్వామ్యం
- ఏపి మోడల్ ఎడ్యుకేషన్‌కి పునాది వేసే సమిష్టి ఉద్యమం
- పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, టీచర్ల జట్టుగా ప్రయాణం
- రికార్డులు నెలకొల్పనున్న మెగా పీటీఎం 2.0



**అమరావతి, జూన్ 2(ఎల్లో సింగం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు పెద్ద పండుగ అంటే సంక్రాంతి. విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ ఆలోచనతో మరో పెద్ద పండుగ పరిచయమైంది. అదే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాల విద్యా సంక్రాంతి. ఏ రంగమైనా ప్రగతిపథంలో పయనించాలంటే, ఆ రంగానికి సంబంధించిన వారి భాగస్వామ్యంతోనే సాధ్యమని నమ్మే విద్యా మంత్రి లోకేష్.. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌ను దేశానికి దిక్సూచిగా నిలపాలనే కృతనిశ్చయంతో ఉన్నారు. విద్యా సంస్కరణలు ఓ పక్క, సమస్యల పరిష్కారం మరోవైపు చేపడుతూనే.. విద్యాబుద్ధులు నేర్పే టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, దాతలు, పూర్వ విద్యార్థులందరినీ బడుల బాగులో భాగస్వాములను చేయాలనే ఆలోచనకు తొలి అడుగుగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎం)ను 2024 డిసెంబర్ 7న నిర్వహించారు. అత్యంత ఘనంగా, ప్రయోజనాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పీటీఎం ఇచ్చిన స్ఫూర్తితో 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 (మెగా పీటీఎం 2.0)కు రూపకల్పన చేశారు. పిల్లలు-వారి తల్లిదండ్రులకు బడిని మరింత చేరువ చేసేలా, విద్యాప్రయాణంలో అందరి భాగస్వామం ఉండేలా జూలై 10న రాష్ట్ర వ్యాప్తంగా 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 (మెగా పీటీఎం 2.0) నిర్వహించనున్నారు.

పేరెంట్ టీచర్ మీటింగ్స్ సాధారణంగా ప్రతి విద్యాసంస్థలోనూ జరిగేవే. ప్రభుత్వ పాఠశాలల్లోనూ కొన్ని చోట్ల పీటీఎంలు జరుగుతుంటాయి. ఇవి కూడా ఏదో జరపాలి కాబట్టి...అనే విధంగా జరుగుతాయి. మొక్కుబడి కాదు, బడితో ఆత్మీయ బంధం ఏర్పడాలి అనే లక్ష్యంతో ఒకేసారి 2024, డిసెంబర్ 7న 44,956 పాఠశాలల్లో నిర్వహించిన మెగా పీటీఎంలో 25.46 లక్షల మంది తల్లిదండ్రులు, 27,395 మంది పూర్వవిద్యార్థులు, 22,200 మంది దాతలు, 36,918 మంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. దేశంలో ఇంతటి బృహత్ కార్యం జరగడం ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటిసారి.

మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహణ సత్ఫలితాలు ఇస్తుండడంతో మరింత విస్తృత పరిచేందుకు ప్రైవేటు విద్యాసంస్థలలోనూ అదే రోజు పీటీఎం ఏర్పాటు చేయాలని సంకల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా జూలై 10న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, ప్రైవేట్ అన్ ఎయిడెడ్, జూనియర్ కాలేజీలలో 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమాన్ని నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ రోజున 61,135 విద్యా సంస్థల్లో జరిగే 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమంలో దాదాపు 2,28,21,454 మంది (74,96,228 మంది విద్యార్థులు, 3,32,770 మంది ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, దాతలు, తదితరులు 1,49,92,456 ) పాల్గొననున్నారు.

'మెగా పీటీఎం 2.0' కార్యక్రమం విజయవంతం చేయడానికి సన్నాహక చర్యలు చేపట్టాలని విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ఆదేశాలు మేరకు విద్యాశాఖ ఉన్నతాధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యాశాఖ సెక్రటరీ కోన శశిధర్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి. విజయ్ రామరాజు, ఇంటర్మీడియేట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు మెగా పీటీఎం విజయవంతానికి అహరహం శ్రమిస్తున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ఆర్జేడీలు తమ పరిధిలో జిల్లా విద్యాశాఖాధికారులు, ఏపీసీలతో, మండల విద్యాశాఖాధికారులతో సమన్వయం చేసుకుని, నిశితంగా పర్యవేక్షించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతాధికారులు సూచనలు ఇచ్చారు.

పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి, రాష్ట్రవ్యాప్తంగా సంపూర్ణ అభివృద్ధిని నిర్ధారించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపడుతోంది. విద్యా పురోగతి కోసం ప్రజల భాగస్వామ్యం ముఖ్యంగా తల్లిదండ్రుల పాత్ర కీలకమని పిల్లల ఉచిత, నిర్బంధ విద్యా హక్కు చట్టం, 2009 (ఆర్‌టీఈ), జాతీయ విద్యా విధానం, 2020 (ఎన్ఈపీ) సూచించిన నేపథ్యంలో పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహణలు అవసరమయ్యాయి.

### ప్రయోజనాలు ..సూచనలు

పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం) తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఒక కీలక వేదికగా పనిచేస్తుంది.

పీటీఎంలు తల్లిదండ్రులకు వారి పిల్లల విద్యా పురోగతి, ప్రవర్తన, సామాజిక సమస్యల గురించి అవగాహన చేసుకోవడానికి సహాయపడతాయి, అదే సమయంలో ఉపాధ్యాయులు.. పిల్లల ప్రయోజనం కోసం తల్లిదండ్రుల సహకారాన్ని కోరడానికి వీలు కల్పిస్తాయి.

ఈ సహకార ప్రయత్నాన్ని ప్రోత్సహించడానికి, ప్రభుత్వం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఒకే రోజు మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లను (మెగా పీటీఎంలు) వేడుకగా నిర్వహించాలని సంకల్పించింది.

మెగా పీటీఎం తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వారధి. తద్వారా ప్రతి పిల్లవాడి ఫలితాలను మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేయడానికి వీలు కల్పిస్తుంది.

### హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు

ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులకు విద్యార్థుల సమగ్ర పురోగతి కార్డులను (హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు) అందిస్తారు. తద్వారా ప్రతి బిడ్డ విద్యా పురోగతి తెలుసుకుంటారు.

ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సమావేశంలో పాఠశాల విద్యాపరమైన పనితీరు, మౌలిక సదుపాయాల లోపాలు, కార్యాచరణ ప్రణాళికలను తెలియజేస్తారు.

సరదా కార్యకలాపాలు, ఆటలు ద్వారా కార్యక్రమంలో పాల్గొన్న అందరు తల్లిదండ్రులమధ్య స్నేహ భావాన్ని పెంపొందించవచ్చు.

విద్యార్థుల, పాఠశాలల విజయ గాథలను ప్రస్తావించి ప్రశంసిస్తారు.

### గ్రీన్ పాస్ పోర్ట్

ఈ కార్యక్రమంలో భాగంగా కుటుంబ ఫోటో బూత్‌లు, పాజిటివ్ పేరెంటింగ్ సెషన్‌లు, ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో మొక్క నాటడం) భాగంగా గ్రీన్ పాస్‌పోర్ట్‌ఉన్నాయి. గ్రీన్ పాస్ పోర్టు అంటే, ఆ విద్యార్థి నాటిన మొక్కలు, పెంపకం వివరాలు ఉంటాయి.

ఆసక్తిగల విద్యార్థులు మొక్కలు సరఫరా చేయడానికి నమోదు చేసుకోవడానికి 'లీప్ యాప్' అందుబాటులో ఉంది.

మానసిక ఆరోగ్యం, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు, పిల్లల పురోగతిపై ఇంటరాక్టివ్ సెషన్‌లు ఉంటాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 (మెగా పీటీఎం 2.0) విద్యా వ్యవస్థ వికాసానికి మార్గదర్శకత్వం వహించనుంది. చదువుల పండుగలో కోట్లాది పాల్గొని విద్యా సంక్రాంతిని సందడిగా మార్చనున్నారు. విద్యాప్రయాణంలో మజిలీగా నిలిచేలా 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 నిర్వహణకు అధికారులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు.

# తాడేపల్లిలో "సుపరిపాలనలో తొలి అడుగు"

- త్వరితగతిన రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం
- అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం
- ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ప్రజలకు వివరించిన మంత్రి
- పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ప్రజలు
- బీసీ సామాజికవర్గం ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు
- స్థానికులకు అండగా ఉంటామని మంత్రి భరోసా



**తాడేపల్లి, జూలై 2(ఎల్లో సింగం):** కూటమి ప్రభుత్వం చేపట్టిన "సుపరిపాలనలో తొలి అడుగు 4.1" కార్యక్రమం బుధవారం తాడేపల్లి మహానాడు కాలనీలో గొప్పగా సాగింది. ఈ కార్యక్రమంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొని ఇంటింటికీ తిరిగి ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను తెలియజేశారు. ప్రజల నుంచి ఉత్సాహభరిత స్వాగతం లభించగా, వారి సమస్యలు తెలుసుకొని అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా కాలనీలో రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం ప్రజలు కోరిక వెలిబుచ్చగా, ఆయా ప్రాంతాలను పరిశీలించిన మంత్రి పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

అనంతరం బీసీ సామాజికవర్గానికి చెందిన వెదుళ్ల మధుబాబు ఇంటిని సందర్శించిన మంత్రి, ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. మధుబాబు కుటుంబం తమ ఇంటి కోసం ఇచ్చిన పట్టా, రిజిస్ట్రేషన్ సౌకర్యం, తల్లికి వందనం, గ్యాస్ సబ్సిడీ వంటి పథకాల వల్ల తమ జీవితం మారిందని చెప్పారు. ప్రభుత్వ నిఖార్సైన పరిపాలన పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

ఇలానే మరోపక్క మహిళలు యాపతి లక్ష్మి, షేక్ మెహబూబా, బొందిలి భాగ్యలక్ష్మి బాయి లాంటి వారు పింఛన్లు, రేషన్, గ్యాస్ సబ్సిడీ, ఇంటి పట్టాలు వంటి పథకాల ఫలితాలను వివరించారు. గతంలో ఎవరూ పట్టించుకోని సమస్యలను ఇప్పుడు ప్రభుత్వం పరిష్కరిస్తోందని, మళ్లీ లోకేష్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమవుతూ, ప్రభుత్వ సేవలపై నమ్మకాన్ని మరింత బలోపేతం చేసిన నారా లోకేష్, తాడేపల్లి ప్రజల హృదయాల్లో మరింత స్థానం సంపాదించారని చెప్పవచ్చు.

# విధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నాం



- సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో పయనం
- ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం
- ఎన్నికల హామీలను తుచాతప్పకుండా అమలు చేసి చూపుతున్నాం
- త్వరలోనే అన్నదాత సుఖీభవ నగదు జమ అవుతుంది
- వైసీపీ హయాంలో కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను పక్కదారి పట్టించారు
- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంది
- "సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం జిల్లా టెక్కలి జులై 2 ఎల్లో సింగం న్యూస్

శ్రీకాకుళం జిల్లా, టెక్కలి – వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చి, విధ్వంసం సృష్టించారని, నేడు కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలోని కోటబొమ్మాళి మండలంలో మంత్రి అచ్చెన్నాయుడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి,పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. . ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని వార్డు నాయకులకు, అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

### అభివృద్ధే లక్ష్యంగా కూటమి పార్టీల ముందడుగు

రాష్ట్రంలో అభివృద్ధే లక్ష్యంగా మూడు కూటమి పార్టీలు ఎప్పటికప్పుడు సమన్వయంతో ముందుకెళ్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఇప్పటికే రాబోవు నాలుగేళ్లలో అభివృద్ధి ఏ విధంగా చేయాలనే దానిపై పక్కా ప్రణాళిక ఉందన్నారు. ప్రజలు కూటమి పార్టీపై పెట్టుకున్న ఆకాంక్షలను మనం కాపాడుకోవాలని కూటమి నాయకులకు సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటం మన బాధ్యత అని గుర్తుచేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, భవిష్యత్తులో ఏం చేస్తామో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని అన్నారు. సంక్షేమం అంటే ఏంటో చూపించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకుని పరిపాలన చేస్తున్నామని, ఐటీ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టబోతున్నామని వెల్లడించారు. చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పడం కూడా చాలా ముఖ్యమని, రాష్ట్ర విభజన వేళ అనేక సమస్యలు వచ్చినా నిలదొక్కుకుంటు, 2014-19 సంవత్సర సమయంలో మంచి పరిపాలన అందించామని తెలిపారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి కుంటుపడిందని, నేరాలు విపరీతంగా పెరిగాయని, లా అండ్ ఆర్డర్ పై పట్టు కోల్పోయి , విచక్షణారహితంగా దాడులకు తెగబడ్డారని మండిపడ్డారు. వైసీపీ నేతలు కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను పక్కదారి పట్టించి, జేబులు నింపుకుని అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సుమారు 85 కేంద్ర ప్రభుత్వ పథకాలను పునరుద్ధరించామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సుపరిపాలనలో తొలి అడుగు వేసి విజయవంతంగా పూర్తిచేసామన్నారు.

### రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

2024 ఎన్నికల్లో ప్రజలు సరైన సమయంలో... సరైన నిర్ణయం తీసుకుని కూటమి ప్రభుత్వానికి అధికారం వచ్చేలా చేసారని అన్నారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న రాష్ట్రాన్ని సరైన మార్గంలో నడిపిస్తూ, పునర్నిర్మాణమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం బ్లాక్ మెయిల్ రాజకీయాలు మనం ఎప్పుడూ చేయలేదని, కేంద్రం ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలను మన రాష్ట్రానికి అందిస్తుందని అన్నారు.

ప్రస్తుతం సమస్యలన్నీ పరిష్కారం అయ్యాయని చెప్పడం లేదని, ఇంకా చాలా సమస్యలు పరిష్కరించాలని ప్రజలకు తెలియజేశారు. సేవారంగం, పారిశ్రామికరంగం, వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు పెంచామని, పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చి రైతులను ఆదుకుంటూ, అన్నదాత సుఖీభవ పథకం క్రింద ప్రతి రైతుకూ రూ.20 వేలు నగదును అందచేస్తున్నామని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతుల అభివృద్ధికి 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలను పంపిణీ చేయడం జరిగిందని, పాడి రైతుల కోసం రూ.2 లక్షల సబ్సిడీతో పాడి షెడ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించామన్నారు. మత్స్యకారులకు ఉపాధిని దెబ్బతీసే 217 జీవో ను రద్దు చేసి , మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం కింద రూ. 259 కోట్ల రూపాయలు ఇప్పటికే అందచేశామని తెలిపారు.

### పథకాల అమలు పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు

కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే ప్రజల మన్ననలను చూరగొందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచి ప్రజలలో మరింత నమ్మకాన్ని సాధించిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేదల ఆకలి తీర్చేందుకు అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ చేసామని, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందచేస్తున్నామని, చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేసామని తెలిపారు. బీసీ సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం బడ్జెట్లో రూ.47,456 కోట్లు కేటాయించిందని, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం, చట్టసభల్లో 33 శాతం



రిజర్వేషన్ కల్పించిందని మంత్రి తెలిపారు. మహిళా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డ్వాక్రా మహిళలకు రూ.28 వేల కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు, 13 నుంచి 11 శాతానికి వడ్డీ తగ్గించి స్త్రీనిధి ద్వారా రూ. 4,500 కోట్లు రుణాలు మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు పైబడి ఒప్పందాలు జరిగాయని, తద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు ఏమీ చేయలేదని ఆరోపించారు. పిఆర్వో, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక , మత్స్యశాఖ మంత్రివర్యులు.

# క్షయవ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

## అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు

- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన
- క్షయపై ఆందోళన వద్దు.. అవగాహన ముఖ్యమన్న ఎమ్మెల్యే

అనంతపురం జులై 2 ఎల్లో సింగం న్యూస్

జిల్లాలో క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. టిబి ముక్త్ భారత్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా తన క్యాంప్ కార్యాలయంలో క్షయ వ్యాధి నివారణ మరియు చికిత్సవిధానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సాగింది. ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చిన ప్రజలు, సందర్శకులు, అధికారులు, టీడీపీ నేతలతో క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. క్షయ వ్యాధిని నిర్మూలించాలంటే ముందుగా వ్యాధిగ్రస్థులను గుర్తించి సరైన వైద్యం టీడీపీ నేతలతో క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. క్షయ వ్యాధిని నిర్మూలించాలంటే ముందుగా వ్యాధిగ్రస్థులను గుర్తించి సరైన వైద్యం చేయించాల్సిన అవసరం ఉందన్నారు. ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికీ తిరిగి క్షయ వ్యాధిగ్రస్థులను గుర్తించి వారికి వెంటనే వైద్యం అందేలా చూడాలన్నారు. క్షయ వచ్చిందంటే ఆందోళన చెందాల్సిన అవసరం




లేదని.. వెంటనే వైద్య చికిత్సలు తీసుకోవాలని సూచించారు. వ్యాధిగ్రస్థులకు ప్రతీ నెల కేంద్ర ప్రభుత్వం రూ.వెయ్యి సాయం చేస్తోందని.. ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహార కిట్స్ పంపిణీ చేసేందుకు నా వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ గంగారాం, రాష్ట్ర వాల్మీకి పెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, నాయి బ్రాహ్మణ పెడరేషన్ డైరెక్టర్ కొండన్న, క్షయ వ్యాధి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పులిగడ్డలో తెల్లారకముందే పోలీసుల సోదాలు



అవనిగడ జులై 2 ఎల్లో సింగం న్యూస్

కృష్ణాజిల్లా ఎస్పీ గారు అయిన శ్రీ ఆర్ గంగాధరరావు %ఇూ% గారి ఆదేశాల మేరకు అవనిగడ్డ డిఎస్పి గారైన టి విద్యశ్రీ గారి ఆధ్వర్యంలో అవనిగడ్డ, చల్లపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గార్ల పర్యవేక్షణలో అవనిగడ్డ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులిగడ్డ గ్రామంలో 75 మంది పోలీస్ సిబ్బందితో కార్డన్%ం%సెర్చ్ ప్రోగ్రాం కండక్ట్ చేయడం జరిగింది. దీనిలో అవనిగడ్డ సిఐ శ్రీ జి యువ కుమార్ గారు,చల్లపల్లి సిఐ శ్రీ కె ఈశ్వరరావు గారు, అవనిగడ్డ,కోడూరు, నాగాయలంక, మోపిదేవి,చల్లపల్లి,ఘంటసాల %ూ×% గార్లు సిబ్బందితో కలిసి పులిగడ్డ గ్రామంలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ అనుమానాస్పద వ్యక్తులను మరియు రికార్డులు లేని వాహనాలను చెక్ చేయడం జరిగింది. సెర్చింగ్ లో మొత్తం 197 ఇళ్లను సెర్చ్ చెయ్యగా 27 మోటార్ సైకిళ్లు, ఒక ఆటో కు ఎటువంటి పత్రాలు లేనందున వాటిని సీజ్ చెయ్యడం జరిగింది.

# జగన్ అంటే వినాశనం.. చంద్రబాబు అంటే అభివృద్ధి

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఇంటింటికి వెళ్లి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యే
- అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం.. దగ్గుపాట





**అనంతపురంఎల్లో సింగం ప్రతినిధి జూలై 2**

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో జగన్ రెడ్డి వినాశనం సృష్టించారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి కార్యక్రమాన్ని అనంతపురం నగరంలో ప్రారంభించారు. 39 వ డివిజన్ లక్ష్మీ నగర్ లో ఉదయం ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సాయంత్రం 35వ డివిజన్ లో సుపరిపాలనతో లేదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అలాగే ప్రభుత్వ పనితీరుపై ప్రజాస్పందనను తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను కూడా అడిగి తెలుసుకుని పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తే ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని మళ్ళీ గాడిలో పెట్టారన్నారు. జగన్ అంటే వినాశనం చంద్రబాబు అంటే అభివృద్ధి అని ఎమ్మెల్యే అన్నారు. తొలి సంతకంతోనే మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించారని జగన్ రెడ్డి రాజకీయ కక్షతో మూసివేసిన అన్న క్యాంటీన్లను మళ్ళీ తెరిపించారన్నారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ల్యాండ్ యాక్ట్ రద్దు వంటివి చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు వేల రూపాయలు ఉన్న పింఛన్ ని 4 వేల రూపాయలు చేశారన్నారు. అదే జగన్ రెడ్డికి వెయ్యి రూపాయలు పింఛన్ పెంచడానికి ఐదేళ్లపాటు సమయం పట్టిందన్నారు. ఈ ఏడాది కాలంలోనే తొమ్మిది లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు తీసుకొచ్చారని 8.5 లక్షల ఉద్యోగాలు కల్పించారన్నారు. రానున్న నాలుగేళ్లలో మొత్తం 25 లక్షలు ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అనంతపురం జిల్లాలో 5 లక్షల ఉద్యోగాలు కచ్చితంగా కల్పిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 39 వడివిజన్ ఇంచార్జ్ చేపల హరి, 35వ డివిజన్ ఇంచార్జ్ రాజారావు, మాజీ ఎంపీ సైపుల్లా, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, జె ఎల్ మురళి, రాయల్ మురళి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిలు గాజుల ఆదెన్న, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోద్దీన్, పలు కార్పోరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, కడియాల కొండన్న, బొమ్మినేని శివ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగుదేశం జిల్లా అధికార ప్రతినిధి సరుపూటి రమణ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, కార్పొరేటర్ బాలాంజినేయులు, మాజీ కార్పొరేటర్లు బల్లా పల్లవి, సరళ, సరోజమ్మ, పావురాల శేఖర్, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు,టిడిపి నాయకులు సింగవరం రవి, గోళ్ళ సుధాకర్ నాయుడు, నారాయణస్వామి యాదవ్, నెట్టెం బాలకృష్ణ, రూపనగుడి రవి రాయల్, తాటి మధు, ఓంకార్ రెడ్డి, దాదా ఖలందర్, వడ్డే భవాని, అయేషా, కంతాదేవి, మహేశ్వరి, చరిత, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నార

## కైకలూరులో ఘనంగా "సుపరిపాలనలో తొలి అడుగు





**కైకలూరు ఎల్లో సింగం ప్రతినిధి జూలై 2**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలోని కైకలూరు మండలంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం స్థానిక టీడీపీ శ్రేణుల చొరవతో ఘనంగా జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శనంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజల ఇంటింటికీ వెళ్లి అభిప్రాయాలను సేకరించడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని కైకలూరు శాసనసభ్యులు, ప్రజా హామీల కమిటీ చైర్మన్, మాజీ మంత్రి డా. కామినేని శ్రీనివాస్ గారు సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పైడిమర్రి మాల్యాద్రి, క్లస్టర్-5 కన్వీనర్ పోలవరపు లక్ష్మీరాణి, కో-క్లస్టర్ కన్వీనర్ పి. రాధకృష్ణ, కో-యూనిట్ కన్వీనర్ వీరాబత్తిన సుధ, పట్టణ టీడీపీ అధ్యక్షులు పడమట వాసు, ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్, బూత్ కన్వీనర్లు బంకపల్లి భాస్కరరావు (122), గునుపూడి భారతి (121), దైతగుంజ రామస్వామి (112), మాజీ ఎంపీటీసీ బంకపల్లి సీతమ్మ, అద్దేపల్లి బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులు ప్రజల మధ్యకు వెళ్లి ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయాలు సేకరించడంతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

## చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోళ్ల

**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 2**

శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర కార్య దర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి ప్రస్తుత చీపిరి పల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావును రాజాంలో గల వారి స్వగృహములో బుధవారం ఉదయం మర్యాదపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 1983లో పుట్టిన నాటి నుండి నేటి వరకు ఎన్ని వడదురుకులు వచ్చినా తెలుగుదేశం పార్టీకే వెన్నుదన్నుగా ఉంటూ ఏను నియోజకవర్గంలో నిలబడిన విజయ పతాకం ఎగరవేసి తెలుగుదేశం పార్టీకి ఉత్తరాంధ్ర జిల్లాలలో నేనున్నానంటూ నిలబడి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేస్తున్న కిమిడి కళా వెంకట్రావు లాంటి వ్యక్తి పుట్టినరోజు నేడు జరుపుకోవాలని మనందరి అదృష్టమని అన్నారు ఈ కార్యక్రమంలో



శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలానికి చెందిన టిడిపి నాయకులు మాజీ జెడ్పిటీసీ కోళ్ల శ్రీను, కస్టర్ ఇంచార్జ్ రత్నాజీ, గొంప దుర్గా ఉమేష్ తదితరులు పాల్గొన్నారు...

## సుపరిపాలన అందించడమే లక్ష్యం - ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

**02 జులై, మంతెనవారిపాలెం, ఎల్లో సింగం ప్రతినిధి**

కూటమి ప్రభుత్వానికి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాపట్ల నియోజకవర్గం పిట్టలవాని పాలెం మండలం మంతెనవారి పాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ "సుపరిపాలనలో - తొలి అడుగు" కార్యక్రమంలో నిర్వహించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే వివరించారు. గత 5 ఏళ్ల వైకాపా పాలనలో విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తూ, ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అఫ్జల్, మంతెనవారి పాలెం గ్రామ సర్పంచ్ వెంకటపతి రాజు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కనుమూరి



సాంబమూర్తి రాజు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పదరబోయిన మోహన మురళి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలియుగ శిశు పాలుడు జగన్మోహన్ రెడ్డి

## తప్పు మీద తప్పు చేసుకుంటూ పోతున్న వ్యక్తి జగన్ - మంత్రి సవిత





### సుపరిపాలనకు తొలి అడుగు

ఇంటింటికి మంచి ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి సవితమ్మ







**గోరంట్ల జులై 2(ఎల్లో సింగం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని గోరంట్ల మండలం వానవోలు పంచాయతీ కొలింపల్లి గ్రామంలో మంత్రి సవితమ్మ గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత గారు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి మీకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయ అని తెలుసుకున్నారు . సమస్యలును అప్పటికప్పుడు అధికారుల సమక్షంలో పరిష్కరించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రానికి ఏం చేశారు అనే విషయాలను, భవిష్యత్తులో ఏమేమి చేస్తారో కూడా వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఏడాది కాలంగా ప్రభుత్వం ఎన్నో మంచి పనులు చేసిందన్నారు.గత వైసిపి హయంలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందన్నారు.సంక్షేమంలో సైతం దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని ఇందుకు ఏడాదికి 34వేల కోట్లు అవుతుందన్నారు. సూపర్ 6 హామీలలో భాగంగా తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు ఇప్పటికే నగదు జమ చేశామన్నారు.దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాము. 16,347 ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ ప్రక్రియ తుది అంకానికి చేరింది. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు నగదు చేస్తామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 204 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి, రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నామని తెలిపారు. జగన్ కలియుగ శిశు పాలుడని తప్పు మీద తప్పులు చేసుకుంటూ వెళుతున్నరన్నారు. ప్రజా సమస్యలపై గతంలో వైసీపీ ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎంతో , ఉప ముఖ్యమంత్రి మంత్రులు, ఎమ్మెల్యేలు ఇల్లు ఇల్లు తిరుగుతున్నారు.11 సీట్లకు ప్రజలు పరిమితం చేసిన ప్రజలతో ఎలా మలుసుకోవాలో ఇప్పటికి జగన్ కు తెలియదని జగన్ ఐదేళ్లలో చేసింది దాచుకోవడం, దోచుకోవడమే తెలిపారు.. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప గారు నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు గారు క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, భూత్ ఇన్చార్జులు, కూటమి నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.

# మాకు తల్లికి వందనం పడింది

**- థ్యాంక్యూ మేడమ్.. థ్యాంక్యూ సార్**

**- ఇంటింటి ప్రచారంలో చిన్నారుల కేరింత**

**- సీఎం చంద్రబాబు నాయుడు గారి సంక్షేమ పాలనకు ప్రత్యక్ష నిదర్శనం**

**- చిన్నారుల పట్టరాని సంతోషంతో మురిసిపోయిన వేమిరెడ్డి దంపతులు**



**కోవూర జులై 2(ఎల్లో సింగం ప్రతినిధి): ు**

సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో చిన్నారులు సందడి చేశారు. చదువుకుంటున్న తమకు తల్లికివందనం పథకంలో డబ్బులు వేయడంపై కేరింతలు కొట్టారు. థ్యాంక్యూ మేడమ్, థ్యాంక్యూ సార్ అంటూ.. తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు బుధవారం బుచ్చిరెడ్డిపాలెం టౌన్ లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పలువురు చిన్నారులు సందడి చేశారు. ప్రచారంలో భాగంగా వేమిరెడ్డి దంపతులు 17వ వార్డులో పర్యటిస్తుండగా ఒక మిద్దె పై ట్యూషన్ లో ఉన్న చిన్నారులు.. వేమిరెడ్డి దంపతులను మేడం, సార్ అంటూ పలకరించారు. చిన్నారుల సందడి చూసిన వేమిరెడ్డి దంపతులు.. మిద్దె పైకి వెళ్ళి చిన్నారులను పలకరించారు. మీ అందరికీ తల్లిగా వందనం పడిందా, మీ అమ్మ వాళ్ళు చెప్పరా అని వేమిరెడ్డి దంపతులు అడగగా చిన్నారులు అందరికీ పడిందంటూ సంతోషం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు గారి పాలనలో మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారా అని అడగగా పిల్లలు ఎస్ మేడం అంటూ స్పందించారు. ఈ సందర్భంగా వారితో సరదాగా కొద్దిసేపు ముచ్చటించి బిస్కెట్లు పంచిపెట్టారు. చిన్నారుల సంతోషం చూసిన వేమిరెడ్డి దంపతులు మురిసిపోయారు. ఇదే సీఎం చంద్రబాబు నాయుడు గారి సంక్షేమ పాలనకు నిదర్శనమని స్పష్టం చేశారు.

# సుపరిపాలన చంద్రబాబు తోనే సాధ్యం - ఎమ్మెల్యే శిరీష దేవి





**రంపచోడవరం జులై 2 (ఎల్లో సింగం ప్రతినిధి)**

:కూటమి ప్రభుత్వం ప్రతిషాత్మకంగా చేపడుతున్న కార్యక్రమం ఇంటింటికీ సుపరిపాలనకు తొలి అడుగులో భాగంగా ఈరోజు రంపచోడవరం నియోజకవర్గం, రాజవొమ్మంగి మండలం లోని వనకరాయి, శరభవరం, శరభవరం కాలనీ గ్రామాల్లో ఎమ్మెల్యే శిరీష దేవి కూటమి పార్టీల శ్రేణులతో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించడం జరిగింది. సంవత్సరం కాలం లో మూడు గ్యాస్ బండలు ఉచితంగా అందిస్తుందని, నిరుద్యోగులకు డిఎస్సి ప్రకటించామని, తల్లికి వందనంతో ప్రతి బిడ్డకు 13 వేల రూపాయలు అందిస్తుందని వివరించారు. అదేవిధంగా అప్పన్న పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ బూత్ ఇంచార్జి ముర్ల భీమరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తో ఎమ్మెల్యే శిరీష దేవి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం చేసి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చిన్నం బాబూ రమేష్,జీసిసి డైరెక్టర్ గొర్లె సునీత, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణ రావు, ముప్పన కేశవ్, సావిత్రి, మోహన్, సత్తిబాబు, బాబ్జీ, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గొందూరులో అమ్మవారి హుండీ లెక్కింపు

## అమ్మవారి గుడి ఆదాయం రూ.1,02,490 రూపాయులు

**అల్లూరి సీతారామరాజు జిల్లా, జులై 2(ఎల్లో సింగం ప్రతినిధి):**

దేవీపట్నం మండలం గొందూరు గ్రామంలోని ప్రసిద్ధ మాతృశ్రీ గండి పోశమ్మ తల్లిదేవస్థానంలో గోదావరి వరద నీరు అధికంగా పెరుగుతున్నందున బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం హుటాహుటిన జరిగింది. నలభై రోజులకు గాను హుండీలో మొత్తం రూ.1,02,490/-అమ్మవారి గుడికి ఖజానాకు సమకూరినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, బ్యాంకు సిబ్బంది, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.గ్రామస్తుల సహకారంతో హుండీ లెక్కింపు నిష్పక్షపాతంగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు.



## సౌర విద్యుత్ వినియోగం పెరగాలి కలెక్టర్ వెంకట మురళి



**02 జులై, బాపట్ల, ఎల్లో సింగం ప్రతినిధి**

సూర్య ఘర్ పథకం నమోదు పెంచాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సూర్య ఘర్ పథకం, పారిశుద్ధ్య కార్యక్రమాల అమలుపై మండల స్థాయి అధికారులతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ప్రజలందరికీ సూర్య ఘర్ పథకం కింద సౌర విద్యుత్ అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలను విస్తృతంగా చైతన్య పరచాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక, దరఖాస్తుల నమోదు, రుణ సదుపాయం, యూనిట్ రౌండింగ్ పై సెర్ప్, మెప్మా సిబ్బంది పర్యవేక్షణ ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతోనే పురోగతి సాధ్యమన్నారు. చుండూరు, చీరాల, చినగంజాం మండలాల్లో సూర్య ఘర్ పథకం అమలులో పురోగతి సాధించడంపై కలెక్టర్ అభినందించారు. కొరిశపాడు, యద్దనపూడి మండలాలలో పురోగతి తక్కువగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేయడం లేదా అంటూ నిలదీశారు. బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కల్పించాలని సూచించారు. యూనిట్లు వేగంగా గ్రౌండింగ్ అయ్యేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారుల వెంట చెత్త లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. నిబంధనల ప్రకారం కాకుండా చెత్తను ఇష్టం వచ్చినట్లు డంపు చేస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చెత్తను కాల్చడం, రహదారుల వెంట చెత్తను డంప్ చేయడం సరైనది కాదన్నారు. నిబంధనల ప్రకారం చెత్త సంపద కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలన్నారు. తడి, పొడి చెత్త విభజించడం ప్రతి ఇంటి వద్ద నుంచే జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భూమిలో కుళ్లిపోయే చెత్తను వేరుగా, గాజు, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి చెత్త నుంచి సంపద సృష్టించే ప్రక్రియ చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రక్షాళన జరగాలన్నారు. ప్రజల నుంచి అభిప్రాయాల సేకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వీటిని పరిగణనలోకి తీసుకుని, నిబంధనల ప్రకారం చెత్తను తొలగిస్తూ పర్యావరణ పరిరక్షణకు సహకరించాలన్నారు. నిర్లిప్తంగా వ్యవహరిస్తే వారిపై క్రమ శిక్షణ చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఈఓపిఆర్డీలు, సెర్ప్, మెప్మా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనకు తొలి అడుగు

### చీరాలలో ప్రారంభించిన ఎమ్మెల్యే మాలకొండయ్య - ప్రజల పక్షాన మళ్లీ ప్రభుత్వ పాలన ప్రారంభం



**చీరాల ఎల్లో సింగం ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యేలా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని చీరాల నియోజకవర్గంలో శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య గారు అట్టహాసంగా ప్రారంభించారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఆయన చీరాల మండల పరిధిలోని తోటవారిపాలెం గ్రామ పంచాయతీలో పలు వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ "ప్రజల అభిప్రాయం లేని పాలన ఉండకూడదని. ప్రజల సమస్యలు విని, పరిష్కరించే ప్రక్రియకు ఇది మొదటి మెట్టు" అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారాఇంటింటికీ వెళ్లి పెన్షన్లు, రేషన్ పంపిణీ, విద్యుత్ సరఫరా, నీటి సమస్యలు తదితర అంశాలపై ప్రజల ఫిర్యాదులు స్వీకరిస్తామని వయోవృద్ధులు, మహిళలు, యువత అందరితో ముచ్చటించి వారి అభిప్రాయాలు నమోదు చేసుకుంటామని అన్నారు. పాలనలో ప్రజల భాగస్వామ్యం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమనిఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం తమ పాలనలో ప్రజలను భాగస్వాములుగా చేర్చాలని సంకల్పించిందని అన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి, అధికారుల సమక్షంలో ప్రజల ఫిర్యాదులను నేరుగా విని, తక్షణ స్పందన ఇవ్వడం వల్ల ప్రభుత్వంపై ప్రజల నమ్మకం మరింత బలపడుతోందని మాలకొండయ్య ప్రజా సమస్యల పరిష్కారం నియోజక వర్గ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామని అన్నారు .....ఈ కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత గారు ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ గారు చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం గారు తోటవారిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు బడిగింజల నాగరాజు గారు సీనియర్ నాయకులు నాదెండ్ల కోటేశ్వరరావు గారు గ్రామ ఇంచార్జిలు మహిళల నాయకులు మరియు నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

## వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి

- **కూటమి ప్రభుత్వం రాకతో రాష్ట్రం ప్రగతిలో పరుగు, ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి**
- **ప్రజల మద్దతుతోనే ప్రజాస్వామ్యం బలపడుతుంది.**
- **ప్రజల అరచేతిలో పాలన వాట్సాప్ గవర్నమెంట్ దిశగా అడుగులు,**
- **"సూపరిపాలనలో తొలి అడుగు" - కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి**





**శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 2**

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం బలిగొట్టం గ్రామంలో సుపరిపాలనకు తొలి ఏడాది కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికీ ఏడాది పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు రాష్ట్రంలో ఉన్న నోట 175 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు మంత్రులు అందరం కలిసి ప్రజలకు కావలసినవి అడిగి తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించేందుకే సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమమని అన్నారు అనంతరం ఎమ్మెల్యే కోళ్ల ప్రతి ఒక గడపకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరించే ప్రయత్నం చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొరపల్లి రాము,ఉపాధ్యక్షులు యల్లపు సూరిబాబు,ప్రధాన కార్యదర్శి కనకాల శివ,మాజీ జేడ్పిటీసీ కోళ్ల శ్రీను,బొబ్బిలి అప్పారావు మాస్టర్,క్లస్టర్ ఇంచార్జ్ రత్నాజీ, బంగారు రమేష్,మాజీ సర్పంచ్ కోరుపోలు అప్పారావు, నక్కరాజు చిన రాము,మాజీ సర్పంచ్ బొబ్బిలి రమణ,తెలుగు యువత విరోతు శివాజీ,కర్రీ చిన్న,యూనిట్ ఇంచార్జ్ గొంప దుర్గా ఉమేష్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు...

## కూటమి ప్రభుత్వ "సుపరిపాలనకు తొలి అడుగు" అద్భుతం.. బొబ్బా.గోవర్ధన్!

## సంక్షేమం, అభివృద్ధి పై సంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు

**అవనిగడ్డ::: జులై 2::ఎల్లో సింగం న్యూస్**

ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, సంవత్సర కాలంలో సుపరి పాలన బాగుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అవనిగడ్డ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బొబ్బా.గోవర్ధన్ గారు అన్నారు.

బుధవారం కోడూరు మండలం, విశ్వనాథపల్లి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా, జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ కొనకళ్ల నారాయణరావు గారు, నియోజవర్గ పార్టీ పరిశీలకులు శ్రీ కనపర్తి శ్రీనివాసరావు గార్లతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా, జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ కొనకళ్ల నారాయణరావు గారు, నియోజవర్గ పార్టీ పరిశీలకులు శ్రీ కనపర్తి శ్రీనివాసరావు గార్లతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏడాది పాలన ఎలా. ఉందని ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను 80 శాతం నెరవేర్చామని ప్రజలకు వివరించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు గారు, మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు గారు, తోపాటు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గున్నారు.

## ఇసుక అక్రమ తవ్వకాలపై విచారణకు కలెక్టర్ ఆదేశం

**-వాన్ పిక్ భూములను పరిశీలించిన ఆర్డిఓ, డిఎస్పి**

**-మైనింగ్ అధికారులపై ఫిర్యాదులు**



**(02 జులై, వేటపాలెం, ఎల్లో సింగం ప్రతినిధి)**

ఎట్టకేలకు రెవిన్యూ పోలీస్ యంత్రాంగంలో కదలిక వచ్చింది. వరుస మీడియా వార్తా కథనాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశాల మేరకు పోలీసు, రెవెన్యూ అధికారులు స్పందించారు. బుధవారం ఉదయం చీరాల ఆర్.డి.ఓ. టి.చంద్రశేఖర్ నాయుడు, చీరాల డీయస్పీ యండి. మొయిన్ వేటపాలెం మండలంలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలను పరిశీలించారు. వేటపాలెం మండలం పుల్లరి పాలెం పంచాయితీ సర్వే నెంబరు 179 నందు వాన్ పిక్ భూములలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాలను పరిశీలించారు. అనంతరం దేశాయిపేట పంచాయతీ పరిధిలో రైల్వే గేట్ సమీపంలో 22/2 పట్టా భూములలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాలను పరిశీలించారు. ఇసుక తవ్వకాల పూర్తి వివరాలను స్థానిక వీఆర్వోలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయడంలో ముఖ్యమైన ప్రదేశాలలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేస్తున్నామని అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాకు పాల్పడినా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. గత ఫిబ్రవరిలో అక్రమ క్వారీ నిర్వహణపై తనిఖీలు నిర్వహించిన జిల్లా మైనింగ్ అధికారులు, ఇప్పటి వేటపాలెం తహసిల్దార్ పి.పార్వతి క్వారీ నిర్వాహకుల ప్రలోభాలకు లొంగి ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో అక్రమ తవ్వకాలు కొనసాగుతున్నాయనిముఖ్యమైన ప్రదేశాలలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేస్తున్నామని అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాకు పాల్పడినా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. గత ఫిబ్రవరిలో అక్రమ క్వారీ నిర్వహణపై తనిఖీలు నిర్వహించిన జిల్లా మైనింగ్ అధికారులు, ఇప్పటి వేటపాలెం తహసిల్దార్ పి.పార్వతి క్వారీ నిర్వాహకుల ప్రలోభాలకు లొంగి ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో అక్రమ తవ్వకాలు కొనసాగుతున్నాయని స్థానికులు అధికారులకు తెలిపారు. వేటపాలెం మండలంలో అడ్డగోలుగా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నప్పటికీ జిల్లా మైనింగ్ అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆర్డీవో కు ఫిర్యాదు చేశారు. ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు, ఇసుక అక్రమ తవ్వకాలను రవాణాను పూర్తిస్థాయిలో అడ్డుకునేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో చీరాల రూరల్ సీఐ పి.శేషగిరిరావు, వేటపాలెం ఎస్సై జనార్ధన్, వీఆర్వోలు పురుషోత్తం, కృష్ణవేణి, పోలీసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పండుగ వాతావరణం లో "సుపరిపాలనలో తొలిఅడుగు"

### తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి





**తిరుపతి రూరల్ మండలం జూలై 2/ఎల్లో సింగం**

ఉమ్మడి మంగళం పంచాయతీకి విచ్చేసిన ఎమ్మెల్యే, తుడా చైర్మన్ శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికిన టిడిపి నాయకులు కార్యకర్తలు, మహిళలు

సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి... తీర్థ ప్రసాదాలు స్వీకరించి ప్రారంభించిన కార్యక్రమం.

ఎన్నికలకు ముందు "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" ఈరోజు "సుపరిపాలనతో తొలి అడుగు" తో మీ ముందుకు.

చంద్రగిరి ఎమ్మెల్యే గా పులివర్తి నానీ ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం కాలం పూర్తిఉమ్మడి మంగళం పంచాయతీలోని సుమారు 27 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే,తుడా చైర్మన్

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనుల కరపత్రాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే

ఉమ్మడి మంగళం పంచాయతీలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మహిళల కళ్ళల్లో ఆనందం సంతృప్తినిస్తుంది ఎమ్మెల్యే ఎప్పుడు నాని గత వైసిపి పాలనలో చేసిన దౌర్జన్యాలు ,దాష్టికాలు, అక్రమాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలయ్యారు.లి

ఇప్పటి వరకు 972 కు పైగా పనులతను సుమారు 650 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి చేయడం జరిగింది

చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధిని ఎవరు అడ్డుకోలేరు.పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసి చూపుతానన్న ఎమ్మెల్యే పులివర్తి నాని ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమంలో ఉమ్మడి మంగళం పంచాయతీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే

సమస్యలను త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువత పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బోనెల



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

పార్వతీపురం మండలం బంటువానివలస ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పరిశీలించారు. సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం కోసం గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాల వాతావరణం, పరిసరాల పరిశు భ్రతను పరిశీలించారు.అదే సమయంలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులను పలకరించి వారికి ఆహారం వడ్డించారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులతో మాట్లాడి ఆహారం తయారీ గురించి వివరాలు తెలుసుకున్నారు. పిల్లలకు పెడుతున్న ఆహారం గురించి ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి ఆహారం రుచి, శుచి, శుభ్రత గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు పెట్టే ఆహారంలో నాణ్యత లోపం రాకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# పీఎం సూర్యఘర్, గృహ నిర్మాణాలు వేగవంతం కావాలి

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్




**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

పీఎం సూర్యఘర్, పీఎం జన్ మన్ గృహాలు, ఇతర గృహ నిర్మాణాలు మరింత వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వారంలోగా ప్రగతి కనబరచకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాబడబోమని హెచ్చరించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీఎం సూర్యఘర్, గృహ నిర్మాణాలపై జిల్లా, మండల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని జిల్లాలో మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులందరూ సమన్వయంతో ప్రతి వారం లక్ష్యాలను నిర్దేశించుకొని యూనిట్లను స్థాపించాలన్నారు. జూలై 2 నాటికి 300కి పైగా సూర్యఘర్ యూనిట్లు స్థాపితం కావాలని కలెక్టర్ తేల్చిచెప్పారు. యూనిట్ల స్థాపనలో సమస్యలు తలెత్తకుండా అధికారులు చొరవ తీసుకోవాలని స్పష్టం చేసారు. జిల్లాలో సూర్యఘర్ యూనిట్లు ఏర్పాటుచేసుకునేందుకు వీలుందని, ప్రభుత్వం కూడా సబ్సిడిని అందజేస్తుందని చెప్పారు. ఈ విషయాన్ని ఇంటి యజమానులకు అవగాహన కల్పించి, వీలైనన్ని యూనిట్లు ఏర్పాటయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వచ్చే వారానికి ప్రగతిని కనబరచాలని, ప్రతి రోజు సాధించిన యూనిట్ల వివరాలను తమకు అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అయినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని కలెక్టర్ వివరించారు. అనంతరం పీఎం జన్ మన్ గృహాలు, ఇతర గృహ నిర్మాణాలపై సమీక్షించిన కలెక్టర్ పీఎం జన్ మన్ కింద అదనపు నిధులను కూడా లబ్దిదారులకు మంజూరుచేయడం చేయడం జరిగిందని, అయినప్పటికీ గృహ నిర్మాణాల్లో ప్రగతి కనబరచకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని అన్నారు. ఇకపై నిర్మాణాల్లో జాప్యం లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని గృహ నిర్మాణ శాఖ ఇంజినీర్లను, మండల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వచ్చే వారానికి గృహ నిర్మాణాల్లో పురోగతి ఉండాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు యం.సుధా రాణి, ప్రత్యేక ఉప కలెక్టర్ మరియు గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు డా. పి.ధర్మచంద్రారెడ్డి, ఎల్.డి.ఎం ఎన్. విజయ్ స్వరూప్, ఇతర అధికారులు, మండల అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేపల్లె శ్రీనివాసరావును పరామర్శించిన విక్కుర్తి



**అవనిగడ్డ::: జులై 2::ఎల్లో సింగం న్యూస్**

అవనిగడ్డ ప్రముఖులు రేపల్లె శ్రీనివాసరావు ( బుల్లెట్ బాబు ) ను ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పరామర్శించారు.

అవనిగడ్డ ఆరవ వార్డులోని శ్రీనివాసరావు స్వగృహంలో మంగళవారం సాయంత్రం రేపల్లె శ్రీనివాసరావును విక్కుర్తి పరామర్శించి, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.

సర్జరీ చేయించుకున్న శ్రీనివాసరావు త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాస్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, పిరాటి రాంబాబు, రేపల్లె ఈశ్వరరావు, రేపల్లె ముసలయ్య,బర్మా బుజ్జీ, బర్మా శ్రీనివాసరావు, బొప్పన హరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు

## ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యేలు

**చిత్తూరు జూలై 2/ఎల్లో సింగం**

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగును బుధవారం చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని ఒకటవ వార్డు యం అగ్రహారంలో ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముందుగా దొడ్డి పల్లెలోని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను ఆవిష్కరించిన ఎంపీ ఎమ్మెల్యేలు యం అగ్రహారంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఘన స్వాగతం పలికిన యం.అగ్రహారం తెలుగు తమ్ముళ్లు ఆ ప్రాంత ప్రజలుకూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలన



పై సంతృప్తితో పాటు హర్షం వ్యక్తం చేసిన యం అగ్రహారం ప్రజానీకంఇంటింటికీ టిడిపి కార్యక్రమంలో భాగంగా యం.అగ్రహారంలోని ప్రతి గడప కెళ్ళి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను ప్రజలకందిస్తూ ప్రజలతో ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజానికానికి వివరించిన ఎంపీ ఎమ్మెల్యేలు కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథం వైపు పయనిస్తుందన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అర్హులైన ప్రతిఒక్కరికీ సూపర్ సిక్స్ పథకాలను చేరువచేస్తున్నాం పేదలు లేని సమాజ స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం మనది మాటలు ప్రభుత్వం కాదు చేతుల ప్రభుత్వంఅభివృద్ధి సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నాము చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు పార్లమెంటు టిడిపి జిల్లా అధ్యక్షుడు సి.ఆర్.రాజన్ మాజీ ఎమ్మెల్సీ దొరబాబు నగర కార్పొరేషన్ మేయర్ కుమారి అముద చూడా ఛైర్పర్సన్ శ్రీమతి కఠారి హేమలత టీడీపీ సీనియర్ నేత కాజూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ముసలిపేడు పంచాయతీ లో

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమము

**శ్రీకాళహస్తిజూలై 2/ఎల్లో సింగం**

శ్రీకాళహస్తి ఎం ఎల్ ఏ శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో ఈరోజు ఏర్పేడు మండలం ముసలిపేడు పంచాయతీ లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమము లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచిన టీడీపీ నాయకులు పేరం ధనంజయులునాయుడు మోహన్ నాయుడు మండల పార్టీ ప్రెసిడెంటు నాగరాజానాయుడు రెడ్డివారిగురవరెడ్డి శివశంకరరెడ్డి, రాఘవేంద్ర, సురేష్ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమము లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచిన టీడీపీ నాయకులు పేరం ధనంజయులునాయుడు మోహన్ నాయుడు మండల పార్టీ ప్రెసిడెంటు నాగరాజానాయుడు రెడ్డివారిగురవరెడ్డి శివశంకరరెడ్డి, రాఘవేంద్ర, సురేష్ చంద్రశేఖరనాయుడు, కృష్ణవేణి హంస, సీతాపతిఆచారి, బాబు, రవినాయుడు, సుబ్రహ్మణ్యం, సగుణయాదవ్, మునెయ్యమండల తెలుగుదేశం పార్టీ నాయకులు%ట% కార్యకర్తలు సగుణయాదవ్, మునెయ్యమండల తెలుగుదేశం పార్టీ నాయకులు%ట% కార్యకర్తలు ముసలిపేడు టీడీపీ నాయకులు

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం పై ఎమ్మెల్యే బేబినాయన సమీక్ష



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమంపై బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే బేబినాయన దిశా నిర్దేశం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు కూటమి ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను గురించి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బుధవారం ఎమ్మెల్యే బేబినాయన, బుడా చైర్మన్ మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు బుధవారం కార్యకర్తలు,నాయకులుకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ మరియు బూత్ ఇంచార్జ్ లు డోర్ టు డోర్ సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.పీ.భంజ్ దేవ్, శ్రీకాకుళం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, కౌన్సిలర్ లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా అందరి లక్ష్యం కావాలి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర





**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

చిన్నప్పటినుండి బాల బాలికలకు క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా లక్ష్యం కావాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం పార్వతీపురం చైతన్య పాఠశాల నిర్వహించిన క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అలాగే పాఠశాల ఆవరణలో పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం జరిగిన సభలో విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ భావితరాలకు మంచి వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం విరివిగా మొక్కలు నాటడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీటి వనరులను పెంపొందింప చేయడం వంటి కార్యక్రమాలు తప్పనిసరిగా చేపట్టాలని విద్యార్థులకు సూచించారు. అలాగే చిన్నప్పటినుండి పర్యావరణంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఉద్బోధించారు. పతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఉద్బోధించారు.పాఠశాలల్లో పర్యావరణం, పరిసరాల శుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యం, ఐక్యత వంటి అంశాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చైతన్య పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# దేవీపట్నం నిర్వాసితుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి సీపీఎం డిమాండ్




**రంపచోడవరం జులై 2(ఎల్లో సింగం ప్రతినిధి)**

దేవీపట్నం మండలం పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామాల ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా ఐటీడీఏ వరకు నిరసన ప్రదర్శన చేశారు అనంతరం ఐటీడీఏ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ నీ కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల.వాణిశ్రీ, కంభం.శాంతిరాజులు మాట్లాడుతూ దేవీపట్నం మండలం లోని చిన్నారిగండి కాలనీ, మూలపాడు కాలనీ,తాళ్లూరు,మడిపల్లి, కచ్చులూరు, కొండమొదలు, తెలిపేరు, మెట్టగూడెం నిర్వాసితులకు తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కరించాలి. దేవీపట్నం మండలంలో పోలవరం నిర్వాసిన ముంపు గ్రామాలను, నిర్వాసితులను పునర్వాస కాలనీలో తరలించడం జరిగింది. ఇప్పటి వరకు నిర్వాసిత కాలనీలో అనేక సమస్యలతో నిర్వాసిత ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం గానీ, అధికారులు గానీ సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యానికి గురిచేస్తున్నారు. ప్రాజెక్టు కోసం, ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం త్యాగం చేసిన నిర్వాసితులను పోలవరం ప్రాజెక్టులో జల సమాధి చేయడం సరైన పద్దతి కాదు. ఇప్పటికైనా తమ ఉనికిని, సర్వస్వాన్ని త్యాగం చేసి నిర్వాసితుల యొక్క సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని అన్నారు.

**డిమాండ్స్:-**

1. చిన్నారిగండి కాలనీ, మూలపాడు కాలనీ, తాళ్లూరు, మడిపల్లి, కచ్చులూరు, కొండమొదలు, తెలిపేరు, మెట్టగూడెం నిర్వాసితులకు తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కరించాలి.
2. చిన్నారిగండి కాలనీ నిర్వాసితులకు బాత్రూమ్స్ వెంటనే కట్టాలి.
3. చిన్నారిగండి నిర్వాసితులకు రావాల్సిన ఆర్ %ఆ% ఆర్ ప్యాకేజీ బకాయి సొమ్ము వెంటనే చెల్లించాలి.
4. చిన్నారిగండి కాలనీ, మూలపాడు కాలనీ, తాళ్లూరు, మడిపల్లి, కచ్చులూరు, కొండమొదలు, తెలిపేరు, మెట్టగూడెం గ్రామాల నిర్వాసితులకు తక్షణమే భూ నష్టపరిహారం పూర్తిగా చెల్లించాలి.
5. కట్టాఫ్ తేదితో సంబంధం లేకుండా చిన్నారిగండి కాలనీ, మూలపాడు కాలనీ, తాళ్లూరు, మడిపల్లి, కచ్చులూరు, కొండమొదలు, తెలిపేరు, మెట్టగూడెం గ్రామాలు ఖాళీ చేసే నాటికి 18 సం॥లు నిండిన యువతీ, యువకులకు రీసర్వే చేసి ఆర్ %ఆ% ఆర్ ప్యాకేజీ, పునరావాసం తక్షణమే కల్పించాలి.
6. నిర్వాసితులకు ఉపాధి హామీలో 200 రోజులు పని దినాలు కల్పించి, రూ?600/-లు కూలీ ఇవ్వాలి.
7 తాళ్లూరు గ్రామంలో కారిపోతున్న కాలనీలకు రిపేర్ వర్క్ వెంటనే చేయాలి.
8. నిర్వాసిత కాలనీలలో సి.సి. రోడ్లు నిర్మించాలి
9. ప్రతి కాలనీలో ఏ గ్రామానికి ఆ గ్రామం లోనే అంగన్వాడి స్కూల్, పాఠశాల, కమ్యూనిటీ హాల్, గుడి, పశువుల స్థలం తక్షణమే ఏర్పాటు చేయాలి.
10. ప్రతి కాలనీలో డ్రైనేజీలు క్లినిక్ చేసి సీజనల్ వ్యాధుల నుండి నిర్వాసితుల ఆర్యోగాలను కాపాడాలి.

ఈ కార్యక్రమంలో సోమరాజు వీరభద్ర రెడ్డి సత్తిబాబు నాగిరెడ్డి కొమరం కృష్ణ మడి గంగరాజు రామయ్యమ్మ సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు అందుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు

## సుపరిపాలన లో తొలి అడుగు ఆరంభ కార్యక్రమంలో: రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్







**రంపచోడవరం జూలై 2:ఎల్లో సింగం ప్రతినిధి):**

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు నియోజకవర్గం కుమ్మరిపుట్టు గ్రామంలో నియోజకవర్గం ఇంచార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో జరిగిన సూపరిపాలన, తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలతో డోర్ టూ డోర్ తిరిగి పథకాలపై ప్రజలకు అడిగి తెలుసుకోవడం జరిగింది అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర ప్రజలకు పునర్నిర్మాణ యుగం ప్రారంభమైంది ప్రజల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవన స్థితిని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. "సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు, పాలనలో జవాబుదారీతనం, పారదర్శకతను నిర్ధారించడమే కూటమి లక్ష్యం," అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడపగడపకూ చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని చాటిచెప్పాలన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో జరిగిన నష్టంతో పాటు ఏడాది కాలంలోనూ ప్రజలుమెచ్చిన పాలన అందించామని గణాంకాలతో అందించాలని వివరించారు. అత్యధిక కుటుంబాలకు మేలు చేకూర్చేలా తల్లికి వందనం కింద గతంలో ఒక్కరికే రూ.15 వేలు చెల్లిస్తే, ఇప్పుడు ఇద్దరికి మించి పిల్లలున్న వారందరికి రూ.30 నుంచి 60వేల వరకు తల్లి ఖాతాలో జమ చేసిన విషయానికి ప్రాధాన్యత వివరించాలన్నారు. పట్టణప్రాంతాల్లో చెత్తపన్ను రద్దు చేయడం, పేదల కోసం అన్నక్యాంటీన్లను ప్రారంభిం చడం, నెలవారీ పింఛన్ను రూ.నాలుగు వేలకు పెంచడం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, మెగా డీఎస్సీ, ఒంటరి మహిళలకు పింఛన్లు, డ్వాక్రా సంఘాల్లో రుణ వితరణలో ప్రాధాన్యత వంటి అంశాలతో పాటు ఉచితగ్యాస్ పథకమే కాకుండా కొద్దిరోజుల వ్యవధిలోనే అన్నదాత సుఖీభవ కింద రైతులకు అండగా నిలవడం, ఆగస్టు నుంచి మహిళలందరికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించేందుకు అడుగులు వేస్తున్నామని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం ఇంచార్జి గిడ్డి ఈశ్వరి,వైస్ ఎంపీపీ శివ కుమార్,సూపర్ ఎంపీపీ, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు,టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు,మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు,టీడీపీ సీనియర్ నాయకులు డప్పొడి వెంకటరమణ, త్రినాథ్,సర్పంచులు టీడీపీ నాయకులు కార్యకర్తలు క్లస్టర్ ఇంచార్జి యూనిట్ ఇంచార్జి బూత్ ఇంచార్జులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభించిన “సుపరిపాలనలో తొలిఅడుగు” కార్యక్రమం



శ్రీకాళహస్తి ఎల్లో సింగం ప్రతినిధి:-

**తెలుగుదేశం ప్రభుత్వంలో అమలవుతున్న అభివృద్ధి, సంకల్పం**

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బోజ్జల సుధీర్ రెడ్డి తోటంబేడు మండలం చిన్నసింగమల గ్రామంలో “సుపరిపాలనలో తొలిఅడుగు” డోర్ టు డోర్ (%ఱ2ఱ%) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు మంచి పాలనను, పారదర్శకతను నేరుగా చేర్చేందుకు ఈ కార్యక్రమం ఒక విశేషమైన ప్రయత్నంగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సుపరిపాలనను అందించడం కేవలం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే సాధ్యం అని స్పష్టంగా తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి విజనరీ నేతృత్వం, యువ, ప్రతిభావంతుడైన ఐటి మంత్రి శ్రీ నారా లోకేష్ గారి మార్గదర్శకత్వంలోనే ఇది సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా, రాష్ట్రం మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఒక సంవత్సరం కాలంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించే పాంప్లెట్‌ను సీనియర్ టీడీపీ నాయకుల చేతుల మీదుగా విడుదల చేశారు. ఇప్పటికే 15 రోజుల క్రితం, వైట్ పేపర్ ద్వారా కూడా పూర్తి చేసిన వాగ్దానాలను, ముఖ్యమైన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. డోర్ టు డోర్ ప్రచారంలో సుధీర్ రెడ్డి గారు మరియు టీడీపీ కార్యకర్తలు గ్రామ ప్రజలకు గత ఏడాది కాలంలో రాష్ట్రం మరియు నియోజకవర్గంలో జరిగిన ప్రధాన అభివృద్ధి పనులు గురించి వివరించారు. అలాగే, ప్రజల నుండి ఫిర్యాదులు స్వయంగా స్వీకరించి,వాటి పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు.

మీడియాతో మాట్లాడుతూ, సుధీర్ రెడ్డి ఇలా అన్నారు:

“మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పిలుపు మేరకు, యువ నాయకుడు మరియు ఐటి మంత్రి శ్రీ నారా లోకేష్ గారి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాము. ప్రజలకు మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తాము.”ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అనేక సమస్యలు పరిష్కరించబడి, ‘సూపర్ సిక్స్’ ప్రణాళికలో భాగంగా అనేక వాగ్దానాలను నెరవేర్చినట్లు తెలిపారు.

**చిన్నసింగమల పంచాయతీలో ముఖ్యమైన అభివృద్ధి పనులు**

మొత్తం 3,52,78,532 విలువ గల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడ్డాయి: ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు: 248 మంది లబ్ధిదారులకు 1,24,38,000

తల్లికి వందనం: 128 మంది లబ్ధిదారులకు ?16,64,000

దీపం పథకం: 136 మంది లబ్ధిదారులకు ?3,45,932

పశువుల త్రాగునీటి తొట్టెలు: 2 యూనిట్లు, ?75,000

గోకులం షెడ్లు: 2 లబ్ధిదారులు, ?4,60,000

సి.సి. రోడ్లు (120 మీటర్లు): ?4,25,000

స్వయం సహాయ సంఘాలకి రుణాలు (2 గ్రూపులు, 390 మంది): 1,91,22,300

సమాధి స్థలాలు (6 ఉపగ్రామాలకు రహదారులు, 4000 మీటర్లు): 82,000

గ్రామ పంచాయతీ నిధుల ద్వారా కొత్త బోర్లు మరియు పైపులైన్లు: 3,00,000

ప్రాణి సంరక్షణ (పశువుల ఆహార సబ్సిడీ, %ూజ/ూ% లబ్ధిదారులు 20 మంది): ?22,000



వ్యవసాయం (యూరియా ఎరువుల పంపిణీ, 92 మంది రైతులకు): 2,16,000

సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు పంపిణీ, 18 మంది లబ్ధిదారులు

**మరిన్ని ప్రణాళికలు ప్రతిపాదనలు**

అన్నదాత సుఖీభవ పథకం కింద 92 లబ్ధిదారులకు ?18,60,000 అందించనున్నదికొత్త పెన్షన్లు, ఇళ్ల నిర్మాణం, అర్హులైనవారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియలో ఉన్నాయి కార్యక్రమంలో ప్రజలు చెప్పిన సమస్యలను ఎమ్మెల్యే గారు గమనించి, పరిష్కరించమని అధికారులను ఆదేశించారు. స్థానిక అధికారులు, టీడీపీ నాయకులు, గ్రామస్థుల ఉత్సాహభరితంగా పాల్గొనటంతో, సుధీర్ రెడ్డి నాయకత్వం మరియు తెలుగుదేశం ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం స్పష్టంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజా నాయుడు, నియోజవర్గ పరిశీలకులు అంకయ్య చౌదరి, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, దశరథ ఆచారి, చెంచయ్య నాయుడు, జయచంద్ర నాయుడు, కన్నాలి ప్రతాప్ రెడ్డి,కొన్నలి రమేష్,గుర్రప్ప, కుమారస్వామి,కమల్, సునీల్, గోపి, చంద్రారెడ్డి, భాస్కర్ నాయుడు, భాస్కర్,అధికారులు ప్రజలు పాల్గొన్నారు

# ఆరు మాసాల్లోగా పనులన్నీ పూర్తికావాలి

## ఇంజినీర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

జిల్లాలో ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, డ్వామా, ఆర్.డబ్ల్యు.ఎస్, జలవనరులు, ప్రజా ఆరోగ్యం, గిరిజన సంక్షేమం, ఏపీ ఎంఎస్ఐఐడిసి, ఏపీఈడబ్ల్యు ఐడిసి, ఏపీ టిడ్కో, గృహ నిర్మాణ సంస్థల ద్వారా చేపట్టిన పనులన్నీ ఆరు మాసాల్లోగా పూర్తికావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను సిద్ధం చేసి శాసనసభ్యుల ఆమోదంతో ప్రతిపాదనలను తమకు సమర్పించాలని పేర్కొన్నారు. నిధుల లభ్యతను బట్టి ప్రాధాన్యత క్రమంలో వాటిని చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇంజినీరింగ్ అధికారులకు తెలిపారు. అనంతరం శాఖల వారీగా చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్న ఆయన సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు, మార్గదర్శకాలు జారీచేసారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం జన్ మన్ కార్యక్రమం కింద చేపట్టిన రహదారుల పనులను వేగవంతం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమమైన పీఎం జన్ మన్ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇకపై ప్రతి రోజూ, ప్రతి వారం, ప్రతి మాసం సాధించిన ప్రగతి వివరాలను తమకు సమర్పించాలని, ఆగష్ట్ 15 నాటికి పనులు పూర్తయ్యేలా బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రారంభించి కొనసాగుతున్న పల్లె పండుగ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలని తేల్చిచెప్పారు. అలాగే శతశాతం పనులు పూర్తయి ప్రారంభం కాని గ్రామ సచివాలయ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర కట్టడాలను శాసనసభ్యుల ద్వారా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ నియోజక వర్గంలో అవసరమైన పనులను గుర్తించి, వాటి జాబితాలను సిద్ధం చేయాలని అన్నారు. అటువంటి వాటిని ఆయా నియోజక వర్గ శాసనసభ్యుల ఆమోదంతో ప్రతిపాదిస్తే, వాటికి నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఏపీ టిడ్కో ఆధ్వర్యంలో పూర్తయిన గృహాలను లబ్దిదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని, అదేవిదంగా లేఅవుట్స్ లో పూర్తయిన గృహాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ నియోజక వర్గంలో అవసరమైన పనులను గుర్తించి, వాటి జాబితాలను సిద్ధం చేయాలని అన్నారు. అటువంటి వాటిని ఆయా నియోజక వర్గ శాసనసభ్యుల ఆమోదంతో ప్రతిపాదిస్తే, వాటికి నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఏపీ టిడ్కో ఆధ్వర్యంలో పూర్తయిన గృహాలను లబ్దిదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని, అదేవిదంగా లేఅవుట్స్ లో పూర్తయిన గృహాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్ డా. పి.ధర్మచంద్రారెడ్డి, డిఎంహెచ్ఓ డా. ఎస్.భాస్కరరావు, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, డీపీఓ టి.కొండల రావు, మునిసిపల్ కమిషనర్ సీహెచ్. వెంకటేశ్వర్లు, ఆర్. డబ్ల్యూఎస్ అధికారి ఓ.ప్రభాకరరావు, సమగ్ర శిక్ష ఏపీసీ ఆర్. తేజేశ్వరరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఆగష్ట్ 15 నాటికి పనులు పూర్తయ్యేలా బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రారంభించి కొనసాగుతున్న పల్లె పండుగ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, బిల్లులు పెండింగ్ లేకుండా చూడాలని తేల్చిచెప్పారు. అలాగే శతశాతం పనులు పూర్తయి

# తెదేపా లో చేరిన బూర్జ వైసీపీ నాయకులు

## కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలం బూర్జ గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం మధ్యాహ్నం ఆ గ్రామానికి చెందిన సుమారు 70 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు, ఎమ్మెల్యే బోనెల విజయ్ తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ్ చంద్ర మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్దఎత్తున ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ లో చేరుతున్నారని వెల్లడించారు. అభివృద్ధిని ఆకాంక్షించే నాయకులు ఎవరైనా తెలుగుదేశం పార్టీలో చేరితే స్వాగతిస్తామని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని వారికి సూచించారు...

# రక్తహీనత నివారణలో పురోగతి ఉండాలి

## ఎనీమియా ఏక్షన్ కమిటీ సమావేశాలను పర్యవేక్షి%శీ%చిన డీఎంహెచ్ఓ డా. భాస్కరరావు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

రక్తహీనత నివారణ ధ్యేయంగా జిల్లాలో చేపడుతున్న ఎనీమియా ఏక్షన్ కమిటీల ద్వారా పురోగతి సాధించే దిశగా కార్యాచరణ చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు స్పష్టం చేశారు. తాళ్లబురిడి, పెదబొండపల్లి లో నిర్వహించిన ఎనీమియా ఏక్షన్ కమిటీలను(ఎఎసి) బుధవారం పర్యవేక్షణ చేశారు.రక్తహీనత నివారణకు ఏ విధమైన కార్యాచరణ చేపడుతున్నారు,చేసిన కమిటీ తీర్మానం,రక్తహీనత గా గుర్తించిన గర్భిణీ,బాలింతల వివరాలు ఎఎసి రికార్డులో పరిశీలించారు.గతనెలలో రక్తహీనత నివేదికల్లో ప్రస్తుతం పురోగతిపై ఆరా తీశారు. అనంతరం గర్భిణీ,బాలింతలకు తగు సూచనలు,జాగ్రత్తలు తెలియజేశారు.పౌష్టికాహారం ఆవశ్యకతపై వివరించి అంగన్వాడీ కేంద్రం నుండి అందజేస్తున్న టిహెచ్ఆర్ సద్వినియోగం చేసుకోవాలని, కిల్కారీ మొబైల్ సందేశాన్ని పాటించాలని సూచించారు.ఐరన్ మాత్రలు క్రమం తప్పకుండా వేసుకోవాలన్నారు.గర్భిణీ ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షణ చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. డీఎంహెచ్ఓ ద్వారా గర్భిణీలకు పౌష్టికాహారం అందజేశారు.అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్సిడి, ఆర్బిఎస్కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు,డిపిఎంఓ డా పిఎల్ రఘుకుమార్, వైద్యాధికారులు డా కౌశిక్, డా ధరణి,పంచాయతీ సెక్రటరీ సి హెచ్.లక్ష్మి,సూపర్వైజర్స్ వెంకటనాయుడు,జయలక్ష్మీ రవణమ్మ,వైద్య,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

## ఏ పి ఓ ఎస్ ఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్-నరసింహారావు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు



**తిరుపతి జూలై 2/ఎల్లో సింగం**

జిల్లా కోఆర్డినేటర్స్ ఉద్దేశించి నరసింహారావు మాట్లాడుతూ అడ్మిషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆయన కోరారు అదేవిధంగా ఏ కళాశాల కోఆర్డినేటర్స్ ఏ సమస్య వచ్చినా ఆమె ముందు ఉండి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని తిరుపతి విద్యశాఖాధి కెవియన్ కుమార్ అన్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా విద్యాశాఖాధికారి చాంబర్ నందు బుధవారం జిల్లాలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయ కర్తలతో అడ్మిషన్ల పక్రిియపై అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు.ముందుగా ప్రవేశ మార్గదర్శకాలతో కూడిన ప్రాస్పెక్టర్స్ ని అందించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కరీల్ అడ్మిషన్ పక్రిియలో ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను మాత్రమే వసువులు చేయాలని చెప్పారు.అధికారులు అందించిన మార్గదర్శకాలను తప్పక పాటించాలని,లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఏ అధ్యయన కేంద్రమైనా అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నట్లు పిర్యదులు వస్త ఆ కేంద్రాన్ని ఇన్నక్టివ్ చేయాలని డైరెక్టర్ ఆదేశించినట్లు వివరించారు. ఓపెన్ స్కూల్ లక్ష్యాన్ని చేరుకోవడంలో అందరి కృషి అవసరమని తెలియజేశారు. అధ్యయన కేంద్రాల పరిధిలో రెగ్యులర్ పది,ఇంటర్మీడియట్ నందు ఫెయిల్ అయి వున్న విద్యార్థుల వివరాలను సేకరించి,వారిని సంప్రదించి ఓపెన్ స్కూల్ లో అడ్మిషన్ పొందేటట్టు కృషి చేయాలని తెలియజేశారు. ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్లు కూడా రెగ్యులర్ పాఠశాల సర్టిఫికెట్లతో సమానమైనవన్నరు.ఎవరో చేసే పొరపాట్లకు వ్యవస్థకు చెడ్డ పేరు రావటం సరికాదని అన్నారు.ఓపెన్ స్కరీల్ లో చదవటానికి, రాయటానికి కనీస విషయ పరిజ్ఞానం వున్న వారినే అడ్మిషన్ చేసుకోవడం మంచిదని సూచించారు. అడ్మిషన్ కోసం వచ్చిన విద్యార్థులతో,వారి తల్లిదండ్రులతో మాట్లాడి పవ్రేశం ఇవ్వలన్నరు. అడ్మిషన్ల పక్రిియ అంతా పారదర్శకంగా వుండాలని చెప్పారు.ఓపెన్ స్కరీల్ నడపటం సామాజిక సేవా కార్యక్రమంగా డీఈఓ అభివర్ణించారు.అధ్యయన కేంద్రాల సమన్వయ కర్తలు జాతి నిర్మాణంలో భాగస్వ మ్మలన్న సంగతి మరువకూడదని హితవు పలికారు.అడ్మిషన్ల సందర్భంగా ఎలాంటి అవినీతికి తావు లేకుండా చూడాలని కోరారు.పుస్తకాలు,సర్టిఫికెట్లు అభ్యర్థులకు పోస్టులో పంపుతున్నారని,దీని వలన పలు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. అడ్మిషన్ల సమయం మరింతగా పెంచాలని అధ్యయణ కర్తలు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు.గత విద్య సంవత్సరంకు సంబంధించిన సర్టిఫికెట్లు ఇంకనూ కొంతమందికి రాలేదని అధికారులకు తెలిపారు.ఓఫెన్ స్కరీల్స్ పరీక్షలు జరిగే సమయం లో ఇతర పోటీ పరీక్షలను నిర్వహించ కుండా చూడాలని కోరారు.సర్టిఫికెట్ల పంపిణీని పూరిశీలించు కోవటానికి సులభతరం చేసామని చెప్పారు.అందరి దృష్టి ఓపెన్ స్కూల్స్ పై ఉన్నదని దానికి తగ్గట్టుగా సమన్వయకర్తలు మసలుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి కేంద్రానికి మార్గదర్శకాలతో కూడిన ప్రస్పెక్టర్స్ అందించామని,వాటిని అనుసరించి అడ్మిషన్లు చేయాలన్నారు.రాష్ట్ర ఓపెన్ స్కరీల్స్ సొసైటీ సమన్వయ కర్త నరసింహారావు మాట్లాడుతూ అధ్యయన కేంద్రాల సమన్వకర్తల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిస్కరించటానికి కృషి చేస్తమన్నరు.ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ మరియు ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్,గురుస్వామి రెడ్డి,తిరుపతి జిల్లా లోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు,జిల్లా విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పిర్యాదు చేస్తే బెదిరిస్తారా?

**-నర్సాపురం అక్రమ మెటల్ క్వారీ నిర్వహులపై క్రిమినల్ కేసులు వెయ్యాలి.**

**-అక్రమ మైనింగ్ దారులకు సహకరిస్తున్న స్థానిక విఆర్ఓపై చర్యలు తీసుకోవాలి**

**-ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను డిమాండ్**



**రంపచోడవరం జులై 2(ఎల్లో సింగం ప్రతినిధి):**

సోమవారం న ప్రజా గ్రీవెన్స్ నందు రంపచోడవరం ఐటీడీపీఓ గారికి, రంపచోడవరం మండలంలోని నరసాపురం గ్రామంలో అక్రమంగా కొనసాగుతున్న మెటల్ క్వారిపై ఫిర్యాదు చేసిన సంగతి అందరికీ తెలిసిన విషయమే, అయితే ఈ విషయంపై వెంటనే స్పందించిన ఐటీడీఏ పీవో గారు సంయుక్త దర్యాప్తు( మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్, మరియు రంపచోడవరం సబ్ కలెక్టర్ వారికి )ఆదేశించడం అయినది. అయితే ఈ విషయంపై అక్రమ మైనింగ్ మాఫియా రెచ్చిపోయి నరసాపురం గ్రామస్తులను కొంతమందిని డబ్బుతో కొనాలని ప్రయత్నం చేసింది మరి కొంతమందిని కూర్చొని చర్చించటానికి రావాలని మధ్యవర్తుల ద్వారా సమాచారం పంపుతున్నారని, గ్రామస్తులను కొంతమందిని డబ్బుతో కొనాలని ప్రయత్నం చేసింది మరి కొంతమందిని కూర్చొని చర్చించటానికి రావాలని మధ్యవర్తుల ద్వారా సమాచారం పంపుతున్నారని, మరి కొంతమందిని ఇప్పటికే భయపెట్టినట్లు తమ దృష్టికి వచ్చిందని కావున ఐటీడీఏ పిఓ గారు తక్షణమే స్పందించి అక్రమ మైనింగ్ దారులపై క్రిమినల్ కేసులు వెయ్యాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను కోరారు. సమగ్ర దర్యాప్తు అంటే అధికారులు స్థానికంగా వెళ్లి చేయాల్సిన దర్యాప్తు ఆని , కానీ ఈ విషయంలో స్థానిక విఆర్ఓ గారు గతంలో ఐటీడీఏ పీవో గారికి గ్రామస్తులు తరఫున ఫిర్యాదు చేసిన వాళ్ళని ఫోన్లు చేసి ఇక్కడకు రావాలని అక్కడకు రావాలని కూర్చొని చర్చించుకోందామని మాఫియా దారులకు అండగా మాట్లాడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇన్ని రోజుల్లో కనిపించని గ్రామ అభివృద్ధి, %ూా% గారికి ఫిర్యాదు చేయగానే రోడ్డు గుంతలు పూడుస్తున్నట్లు మట్టి పోయటం కంకర పోయటం వంటి పనులు చేస్తున్నారని మరి ఇన్ని రోజులు గ్రామ అభివృద్ధి గుర్తుకు రాలేదా అక్రమ మైనింగ్ మాఫియా దారులకు అని విమర్శించారు. బినామీ పేరుతో ప్రభుత్వ స్థలాన్ని తప్పుడు డాక్యుమెంట్స్ తోటి లైసెన్స్ పొంది , గతంలో ఉన్న రెవెన్యూ అధికారులకు ముడుపులు చెల్లించి %చీూజ% తీసుకొని కోట్ల రూపాయల మైనింగ్ బిజినెస్ చేశారని వీటన్నింటిపై ఆదివాసి సంక్షేమ పరిషత్ క్షేత్రస్థాయి దర్యాప్తు చేసి అక్రమాలను వెలికి తీసి ఐటీడీఏ పీవో గారికి , మైన్స్ అండ్ జియాలజీ కమిషనర్ అండ్ డైరెక్టర్ వారికి, నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ (%చీజూ%) వారికి ఫిర్యాదు చేయటంతో అక్రమాదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని , కొంతమందిని ఇప్పటికే భయపెట్టినట్లు తమ దృష్టికి వచ్చిందని కావున ఐటీడీఏ పిఓ గారు తక్షణమే స్పందించి అక్రమ మైనింగ్ దారులపై క్రిమినల్ కేసులు వెయ్యాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను కోరారు. సమగ్ర దర్యాప్తు అంటే అధికారులు స్థానికంగా వెళ్లి చేయాల్సిన దర్యాప్తు ఆని , కానీ ఈ విషయంలో స్థానిక విఆర్ఓ గారు గతంలో ఐటీడీఏ పీవో గారికి గ్రామస్తులు తరఫున ఫిర్యాదు చేసిన వాళ్ళని ఫోన్లు చేసి ఇక్కడకు రావాలని అక్కడకు రావాలని కూర్చొని చర్చించుకోందామని మాఫియా దారులకు అండగా మాట్లాడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇన్ని రోజుల్లో కనిపించని గ్రామ అభివృద్ధి, %ూా% గారికి ఫిర్యాదు చేయగానే రోడ్డు గుంతలు పూడుస్తున్నట్లు మట్టి పోయటం కంకర పోయటం వంటి పనులు చేస్తున్నారని మరి ఇన్ని రోజులు గ్రామ అభివృద్ధి గుర్తుకు రాలేదా అక్రమ మైనింగ్ మాఫియా దారులకు అని విమర్శించారు. బినామీ పేరుతో ప్రభుత్వ స్థలాన్ని తప్పుడు డాక్యుమెంట్స్ తోటి లైసెన్స్ పొంది , గతంలో ఉన్న రెవెన్యూ అధికారులకు ముడుపులు చెల్లించి %చీూజ% తీసుకొని కోట్ల రూపాయల మైనింగ్ బిజినెస్ చేశారని వీటన్నింటిపై ఆదివాసి సంక్షేమ పరిషత్ క్షేత్రస్థాయి దర్యాప్తు చేసి అక్రమాలను వెలికి తీసి ఐటీడీఏ పీవో గారికి , మైన్స్ అండ్ జియాలజీ కమిషనర్ అండ్ డైరెక్టర్ వారికి, నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ (%చీజూ%) వారికి ఫిర్యాదు చేయటంతో అక్రమాదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని , దీంతో ఏం చేయాలో అర్థం కాక స్థానిక ప్రజలను నయానో భయానో బుజ్జగించే, బెదిరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వీటన్నిటికీ స్థానిక వీఆర్వో సహకరిస్తున్నట్లు తమ దృష్టిలో ఉందని కావున వీటన్నిటి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఐటీడీఏ పీవో గారి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో దర్యాప్తు జరిపితేనే అధికారులకు అన్ని రకాల అక్రమాలు బయటపడతాయని ఆయన తెలిపారు. తప్పుడు తడకలలో దర్యాప్తు జరిపి అక్రమ దారులను వదిలిపెడితే అవసరమైతే న్యాయస్థానంలో పోరాడుతామని హెచ్చరించారు. నరసాపురం లో ఉన్న మెటల్ క్వారీ తోపాటు రంపచోడవరం నియోజకవర్గం లో అక్రమంగా కొనసాగుతున్న వైట్ మెటల్ క్వారీ, గ్రైనేట్ మైనింగ్, బ్లాక్ మెటల్ క్వారీ అన్నిటిపై సమగ్ర దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## పారిశుధ్య పనులు పరిశీలించిన కమిషనర్



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

పురపాలక కమిషనర్ ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్ స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో మేదరబంద జంక్షన్,మార్కెట్ రోడ్,రాజా నగర్ కోలనీ, టీబీఆర్ థియేటర్ రోడ్ జంక్షన్ లను బుధవారం పర్యటించారు.ప్రస్తుత వర్షాలు కురుస్తున్నందున చిన్న పెద్ద కాలువలో ఉన్న సిల్ట్ ను లేకుండా డ్రైవ్ పద్ధతిలో పనులను పూర్తి చేయవలసిందిగా శానిటరీ ఇన్ స్పెక్టర్ సిహెచ్ మురళీ కి పురపాలక కమిషనర్ ఎల్. రామలక్ష్మి ఆదేశించారు. టీబీఆర్ థియేటర్, నంబియార్ వేణు రైస్ మిల్లు జంక్షన్ నందు ఉన్న కాలువలలో సిల్ట్ లు లేకుండా డ్రెయిన్ ఔట్ లెట్లను క్లియర్ చేయించి నీరు పారే విధంగాచూడ వలసిందిగా,మార్కెట్ రోడ్ నందు చెత్తను ఎప్పటికప్పుడు ఏత్తివేసి శు భ్రంగా ఉంచాలని మరియు రోడ్ల ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించవలసిందిగా శానిటరీ ఇన్ స్పెక్టర్ సిహెచ్ మురళీ కి ఆదేశించారు.ఈ పర్యటనలో పురపాలక శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## పబ్లిక్ హెల్త్, సచివాలయ సిబ్బందితో పురపాలక చైర్మన్ సమీక్ష



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

పురపాలక పరిధిలో ఉన్న అన్ని సచివాలయాల వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, పబ్లిక్ హెల్త్ సిబ్బందితో బుధవారం పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రస్తుత వర్షాలు కురుస్తున్నందున సచివాలయ పరిధిలో సీసీ డ్రైన్ బ్లాక్స్ ను పరిశీలించి వాటిని వెంటనే క్లియర్ చేయవలసిందిగా పురపాలక సిబ్బందికి ఆదేశించారు. మరియు కాలువల్లో ఉన్న పూడికలను ఎప్పటికప్పుడు త్వరితగతిన తొలగించాలని శానిటేషన్ సిబ్బంది కి పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు ఆదేశించారు.మరియు ప్రతి రోజు దోమలు నివారణపై ఫాగింగ్ చేయాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే ప్రతిరోజు ఉదయం పూట కాలువలపై మలాతీయన్ స్ప్రే చేయాలని శానిటేషన్ సిబ్బంది కి ఆదేశిస్తూ ,బొబ్బిలి పట్టణ ప్రజలకు శానిటేషన్ పై ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ ఎల్. రామలక్ష్మి మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## పలు పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన పీఓ



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

పార్వతీపురం ఐటీడిఏ పరిధిలో గల పలు ఆదర్శ, వసతి గృహ పాఠశాలలను ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా గుమ్మలక్ష్మీపురంలోని ఏకలవ్య ఆదర్శ వసతి పాఠశాలను సందర్శించిన ఆయన అనంతరం భద్రగిరిలోని గిరిజన సంక్షేమ బాలుర వసతి జూనియర్ కళాశాలని, కొత్తగూడలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. అక్కడి తరగతి గదులను పరిశీలించిన ఆయన అక్కడి విద్యార్థులు, తల్లిదండ్రులతో ముచ్చటించారు. తదుపరి వంటశాలల సౌకర్యాలను, నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార నాణ్యతను, స్టాక్ రిజిష్టర్లను పరిశీలించి సమీక్షించారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులతో మమేకమై వైద్య సిబ్బందికి, ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అలాగే పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాల్లో పారిశుధ్యం తప్పనిసరిగా చేయాలని, ప్రతిరోజూ శుభ్రం చేయాలని పీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఏటిడబ్ల్యూ ఓ, తహశీల్దార్, ఎంపీడీఓ, గిరిజన సంక్షేమ శాఖ మరియు ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం పర్యటనకు విచ్చేసిన ఏ.పి.సియం ప్రజా నాయకుడు

## చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం పలికిన నియోజకవర్గం ప్రజలు

**కుప్పం: జూలై 02/(ఎల్లో సింగం)**

కుప్పం నియోజకవర్గంలో రెండు రోజుల పర్యటన నిమిత్తం కుప్పానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శాంతి పురం మండలం, కడపల్లెలో స్వాగతం పలికిన నియోజకవర్గ ప్రజలు

అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ సి.యం. నారా చంద్రబాబు నాయుడు ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం లో పాల్గొన్నారునిత్య కృషీవలుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సారధ్యంలో నిరుపేద కుటుంబాలకు సమస్యలను ప్రతి కష్టంలోనూ మీకు నేను తోడు అవుతా మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని ఎన్నటికీ ఓ ము చేయనని దైవ సాక్షిగా నా మనస్సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను మీ రుణం ఈ జన్మలోనే కాదు వచ్చే జన్మలో జన్మంటూ ఉంటే మరల కుప్పం నియోజకవర్గానికి సేవకుడు గానే ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను జన్మజన్మలకి మీకు రుణపడి ఉంటానని మనస్ఫూర్తిగా ప్రమాణం చేస్తున్నాను తిమ్మరాజు పల్లి లో కొనసాగుతున్న ఇంటింటి కార్యక్రమంలో ప్రతి గడపకి వెళ్లి సముద్రం పాలన ను అడిగి తెలుసుకుంటూ ప్రజల క్షేమాలను స్వయంగా వివరిస్తూ వాటికి తగిన పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు





## సంక్షేమ పాలనకు నిదర్శనం కూటమి ప్రభుత్వం

**- బుచ్చిరెడ్డి పాలెంంలో సందడిగా ఇంటింటి ప్రచారం**

**- కూటమి ప్రభుత్వ పాలనను వివరించిన ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ**

**- ప్రజల ముఖాల్లో వెల్లివిరిసిన సంతోషం..**

**- ప్రభుత్వం బాగా పనిచేస్తోందంటూ కితాబు**



**నెల్లూరు జూలై 02(ఎల్లో సింగం)**

సంక్షేమ, అభివృద్ధి పాలనకు నిదర్శనమే కూటమి ప్రభుత్వమని వేమిరెడ్డి దంపతులు కొనియాడారు. సుపరిపాలనలో తొలి అడుగు- ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గారు కలిసి బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని 6, 17వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. వారికి ప్రభుత్వంలో పొందిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు పొందిన వృద్ధులను, తల్లికి వందనం పడిన మహిళలను వారు పలకరించారు. ఏడాది కాలంలో సాధించిన ప్రగతిపై కరపత్రం అందించారు. వారి యోగక్షేమాలు అడిగి.. సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. పలువురు ఇంటి సమస్య, పింఛన్ల సమస్యలు తీసుకురాగా.. వెంటనే నోట్ చేసుకుని పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మీడియాతో మాట్లాడుతూ... ఒక మహాయజ్ఞంగా తీసుకొని మొట్టమొదటి రోజే ఇంత ఘనంగా సుపరిపాలనలో తొలి అడుగు- ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ.. ఏడాది పాలనను పూర్తి చేసుకున్నామన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న వ్యవస్థలను సరిదిద్దుకుంటూ సీఎం చంద్రబాబుగారి పాలనా దక్షతతో ముందుకు అడుగులు వేస్తున్నామని వివరించారు. ప్రజలకి ఏది అవసరమో తెలిసిన ఒక గుడ్ అడ్మినిస్ట్రేటర్ అయిన ముఖ్యమంత్రితో కలిసి పని చేయడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. మంత్రి నారా లోకేష్ గారు.. పార్టీకి కార్యకర్తలే అధినేత అని చెప్పారని, అందుకే వారి సహకారంతో కార్యక్రమం నడిపిస్తున్నామని పేర్కొన్నారు. కార్యకర్తలు గత ఐదు సంవత్సరాల్లో ఎన్నో కష్టాలు పడి తమ భుజాల మీద పార్టీ జెండాలు మోసి కూటమి ప్రభుత్వాన్ని చంద్రబాబు నాయుడు గారికి అంకితం చేశారని చెప్పారు. అలాగే తనను, ఎంపీ వేమిరెడ్డి గారిని ఆదరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో రైతులు అధికంగా ఉన్నారని, కూటమి ప్రభుత్వం ల్యాండ్ యాక్ట్ ను రద్దు చేసి సంతోషం నింపిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచిందని, తల్లికి వందనం అమలు చేశామని, ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తున్నామని, మత్స్యకారుల సేవలో పథకం కింద 20 వేల ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ గారు పాఠశాల విద్యను సంస్కరిస్తున్నారని వివరించారు. సీఎం చంద్రబాబు నాయుడు గారు, రాబోయే రోజుల్లో యువతకి 20 లక్షల మందికి ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తారన్నారు. లోకేష్ గారు పలు పెద్ద పెద్ద కంపెనీలు తెస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ సమస్యను పరిష్కరించామని, ఎంపీ వేమిరెడ్డి గారి సహకారంతో త్వరలో కోవురు నియోజకవర్గంలో యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అనేక అవకాశాలున్నాయన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో నగదు జమ అయిందని, ముదివర్తి కాజ్‌వే, నెల్లూరు-మైపాడు రోడ్డు పనులను పునః ప్రారంభించామని చెప్పారు. గత ప్రభుత్వం హౌసింగ్ విభాగంలో అనేక అక్రమాలకు పాల్పడ్డారని, ఎవరి ఇళ్లు ఎవరికి ఇచ్చారో స్పష్టత లేదన్నారు. వీటన్నింటినీ సరిచేసి ఇల్లు లేనివారికి త్వరలోనే కేటాయిస్తామన్నారు. ఏడాది కాలంలోనే ఇంత మంచి చేసిన ముఖ్యమంత్రి గారితో మనమందరము కలిసి నడవడం నిజంగా చాలా గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో బుచ్చి మండలాధ్యక్షులు గుత్తా శీనయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, 6వ వార్డు కౌన్సిలర్ రహమత్, 17 వ వార్డు కౌన్సిలర్ తాళ్ల వైష్టవి, ఎంవీ శేషయ్య, షేక్ పర్వీన్, మల్లారెడ్డి, శివకుమార్‌రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో ఎమ్మెల్యే బేబినాయన

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన- తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం ఉదయం బొబ్బిలి పట్టణంలోని రాజానగర్ కాలనీ లో బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ మరియు బూత్ ఇన్ ఛార్జ్ లు ప్రతి బూత్ లో డోర్ టు డోర్ సందర్శించాలని సూచించారు. సంవత్సర కాలంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ వాళ్ళ సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, టీడీపీ కౌన్సిలర్ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై శ్రీకల్యాణ వేంకటేశ్వరుడు

## నేడు పార్వేట ఉత్సవం



**చంద్రగిరి జూలై 02(ఎల్లో సింగం)**

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సాక్షాత్కార వైభవోత్సవాలలో భాగంగా జూలై 02వ తేదీ గరుడ వాహనంపై శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి విహరించి భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఆలయ ముఖ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఊంజల్ సేవ చేపట్టారు. సాయంత్రం 06 గం.లకు ఉత్సవ మూర్తులను వాహన మండపంలోకి వేంచేపు చేశారు. సాయంత్రం 6.30 గం.లకు లక్ష్మీ హారాన్ని ఆలయ ప్రదక్షిణగా అలంకార మండపంలోకి తీసుకువచ్చి స్వామి వారిని అలంకరించారు. రాత్రి 7 గంటలకు గరుడ వాహనంపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు.

**నేడు పార్వేట ఉత్సవం**

గురువారం ఉదయం 07 %-% 11 గం.ల వరకు ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11.00 %-% 02.00 గం.ల మధ్య పార్వేట ఉత్సవం జరుగనుంది. ఈ సందర్భంగా ఆస్థానం, వైదిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సుపరిపాలనాలో ప్రజలు సుభిక్షంగా వున్నారు

**-విడవలూరు మండలం రామతీర్థం నుంచి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి శ్రీకారం.**

**-తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నుముక.**

**-ఏడాది పాలనా సందర్భంగా చంద్రబాబు గారిని ఆశీర్వదించండి.**

**-ఎక్కడికి వెళ్లినా చాలా మంచి ప్రభుత్వమని ప్రజలు ప్రశంసిస్తున్నారు.**

**-ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**



కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా వున్నారన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు విడవలూరు మండలం రామచంద్రాపురం, రామతీర్థం గ్రామాలలో ఇంటిటికి తెలుగుదేశం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. యింటిటికెళ్ళి ఆమె ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పధకాలను ప్రజలకు వివరించారు. ఆమె ప్రజల నుంచి ఇళ్ళు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లకు సంబంధించిన వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ ఎక్కడికెళ్ళినా చాలా మంచి ప్రభుత్వమని ప్రజలు ప్రశంసిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ప్రభుత్వం అమలు చేసిన పెన్షన్ల పెంపు, ఉచిత సిలెండర్లు, మత్స్యకార సేవలో, తల్లికి వందనం పధకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు.విద్యాశాఖామంత్రి లోకేష్ గారు చేపట్టిన విద్యా సంస్కరణలు సత్ ఫలితాలిస్తున్నాయన్నారు. గతంలో నాలుగైదు తరగతులకు ఒకే టీచర్ ఉంటే ఇప్పుడు క్లాస్ కు ఒక టీచర్ నియామకం చేసాక ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదించేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. డిఎస్సి ద్వారా చేపడుతున్న ఉపాధ్యాయ నియామకాలలో రాష్టంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు.